ప్రజాశక్తి

గురువారం 25 ఏప్రిల్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా

ఎపిపిసిసి అధ్యక్షులు వై.ఎస్ షర్మిల

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

రాష్ట్రంలో ఒక్కసీటూలేని బిజెపి రాష్ట్ర రాజకీయాలను శాసిస్తోందని ఎపి పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల అన్నారు. వైసిపి, టిడిపిలు ఆ పార్టీకి తొత్తులుగా మారాయని విమర్శించారు. కృష్ణాజిల్లా పామర్రు, పెడన నియోజకవర్గాల్లో బుధవారం ఆమె న్యాయయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పామర్రు ఎన్‌టిఆర్ సర్కిల్, పెడన సెంటర్లలో జరిగిన సభల్లో షర్మిల మాట్లాడుతూ ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రాన్ని మోసం చేసిన బిజెపితో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నారని, జగన్ తొత్తుగా మారారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందన్నారు. విభజన హామీలు అమలవుతాయన్నారు. పామర్రు ఎంఎల్ఎ కైలే అనిల్ కుమార్ ఇసుక దోచేశారని, ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించే అధికారులకు కొమ్ముకాస్తారని ఆరోపించారు. పేదలకు ఇళ్ళ స్థలాల సేకరణకు భూముల సేకరణలోనూ అవినీతికి పాల్పడ్డారన్నారు. ఎకరా రూ.15 లక్షలకు కొని రూ.40 లక్షలు ప్రభుత్వం వద్ద తీసుకున్నారన్నారు. మహిళా అధికారులతో ఫోన్లో అసభ్యంగా మాట్లాడినా ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అయినా జగన్ తిరిగి సీటు కేటాయించారని విమర్శించారు. పాములలంక బ్రిడ్జి, పామర్రులో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేస్తామని ఇచ్చిన హామీలను అధికార పార్టీ తుంగలో తొక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వింత సంజీవరెడ్డి, సిపిఎం, సిపిఐ, ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి గొల్లు కృష్ణ, కాంగ్రెస్ పామర్రు, పెడన అభ్యర్థులు డి.వై.దాసు, శొంఠి నాగరాజు, సిపిఎం కృష్ణాజిల్లా నాయకులు బూర సుబ్రహ్మణ్యం, పెడన పట్టణ కార్యదర్శి పంచల నరసింహారావు, పట్టణ నాయకులు గోరు రాజు, పేరిశెట్టి విశ్వనాథం, గంగాధర్, డిసిసి మాజీ కార్యదర్శి మొవ్వ మోహనరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తాడిశెట్టి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో జరిగిన సభలో మాట్లాడుతున్న షర్మిల

అట్టహాసంగా కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్

విజయవాడలో ఇండియా వేదిక భారీ ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ, మచిలీపట్నం పార్లమెంట్ స్థానాలకు సిపిఎం, సిపిఐ, ఇండియా వేదిక బలపరచిన కాంగ్రెస్ అభ్యర్థులుగా వల్లూరు భార్గవ్, గొల్లు కృష్ణ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. విజయవాడలో కలెక్టరేట్లోని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, (ఆర్ఒ) జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావుకు వల్లూరు భార్గవ్ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విజయవాడలో ఎ-1 కన్వెన్షన్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ (మిగతా 2లో)

ఇండియా వేదిక నేతలతో కలిసి ర్యాలీగా వెళుతున్న విజయవాడ ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి వల్లూరు భార్గవ్

నేటితో నామినేషన్లు ముగింపు

ఆరో రోజు ఎన్‌టిఆర్ జిల్లాలో 58, కృష్ణాలో 57 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాలో బుధవారం మొత్తం 58 నామినేషన్లు దాఖలయ్యాయి. విజయవాడ పార్లమెంట్‌కు 11, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు 47 నామినేషన్లు దాఖలయ్యాయి. విజయవాడ పార్లమెంట్‌కు 11 నామినేషన్లు దాఖలయ్యాయి. విజయవాడ ఎంపి స్థానానికి కాంగ్రెస్ తరపున వల్లూరు భార్గవ్, వైసిపి తరపున కేశినేని శ్రీనివాస్ (నాని), టిడిపి తరపున కేశినేని జానకి లక్ష్మి, కేశినేని శివనాథ్ (చిన్ని), బిఎస్‌పి తరపున ఎం.వెంకటేశ్వరరావు, నవతరం పార్టీ తరపున వై.కష్ణ కిశోర్, జై భీమ్‌రావు భారత్ పార్టీ అభ్యర్థిగా దాట్ల లూర్థు మేరి, జన రాజ్యం అభ్యర్థిగా డి.కూమారి, ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి అభ్యర్థిగా డి.రవీంద్ర బాబు, స్వంతత్ర అభ్యర్థులుగా ఎం.వెంకట కనకరావు, పి.వెంకట అశోక్ ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు వేశారు. విజయవాడ పశ్చిమ అసెంబ్లీకి 10 నామినేషన్లు దాఖలయ్యాయి. బిజెపి అభ్యర్థిగా యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) రెండు సెట్లు, ఇండియన్ యూనియన్ ముస్లిమ్ లీగ్ పార్టీ అభ్యర్థిగా షేక్ ఖాజావలి, సిపిఐ అభ్యర్థిగా జి.కోటేశ్వరరావు, వైసిపి అభ్యర్థిగా షేక్ ఆసీఫ్, ఆల్ ఇండియా ఫార్వడ్ పార్టీ అభ్యర్థిగా నాగెండ్ల దేవ సహాయం, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా పోతిన వెంకట రామావావు, స్టూడెంట్ యునైటెడ్ ఫర్ నేషన్ అభ్యర్థిగా కాకాని వెంకటేశ్వరరావు, సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థిగా రమణ ప్రసాద్ కొత్తమాస్, స్వతంత్ర అభ్యర్థులుగా వినోద్ కుమార్ ఎర్రబత్తుల, లొల్ల చంద్రశేఖర్ ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు సమర్పించారు. విజయవాడ సెంట్రల్‌కు 11 నామినేషన్లు దాఖలయ్యాయి. వైసిపి తరపున వెలంపల్లి శ్రీవాణి, వెలంపల్లి శ్రీనివాసరావు, టిడిపి తరపున బోండా ఉమామహేశ్వరరావు, బిఎస్‌పి తరపున ఇనపనూరి రాజేంద్ర ప్రసాద్, తెలుగు రాజాధికార సమితి పార్టీ అభ్యర్థిగా పి.సుబ్రహ్మణ్యం, ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి అభ్యర్థిగా గొల్లపల్లి శ్రీ ఫణిరాజ్, స్వతంత్ర అభ్యర్థులుగా జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, వి.జయపూర్ణ చంద్రరావు, కొణిజేటి ఆదినారాయణ, చంద్రశేఖర్ పెదపాటి, దాసరి నాగరాజు ఒక్కో సెట్ నామినేషన్లు వేశారు. విజయవాడ తూర్పుకు ఏడు నామినేషన్లు దాఖలయ్యాయి. వైసిపి (మిగతా 2లో)

విజయవాడ, మచిలీపట్నంలో నామినేషన్లు వేస్తున్న కాంగ్రెస్, జనసేన ఎంపి అభ్యర్థులు భార్గవ్, బాలశౌరి

నూతన సిపిగా రామకృష్ణ నియామకం

ప్రజాశక్తి - విజయవాడ : నగర పోలీసు కమిషనర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి పిహెచ్‌డి రామకృష్ణ నియమితులయ్యారు. సిఎం జగన్‌పై రాయి దాడి ఘటన నేపథ్యంలో ఇప్పటివరకు సిపిగా ఉన్న కాంతి రాణాటాటాను ఎన్నికల సంఘం బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆయనకు ఎన్నికల విధులు కేటాయించొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో నూతన సిపిగా రామకృష్ణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన శుక్రవారం ఉదయం లోపు బాధ్యతలు చేపట్టాలని ఆదేశాలు వెలువడ్డాయి. ప్రస్తుతం ఈయన అవినీతి నిరోధక శాఖలో డిఐజి ర్యాంక్‌లో ఉన్నారు.

కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల పరిశీలకులు

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లాలోని తిరువూరు, విజయవాడ తూర్పు, విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులు (జనరల్ అబ్జర్వర్)గా నియమితులైన ఐఎఎస్ అధికారి మంజూ రాజ్‌పాల్ బుధవారం కలెక్టరేట్‌లోని ఇంటెగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించారు. సీ-విజిల్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఐటీ, బ్యాంకింగ్, కమర్షియల్ ట్యాక్స్, ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎంఎస్), కస్టమ్స్ తదితర విభాగాల కార్యకలాపాలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఓటర్ హెల్ప్‌లైన్ 1950, నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ), వాట్సప్, కాల్ సెంటర్, కంప్లయింట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఎంఎస్), సీఈవో మెయిల్స్, సీ-విజిల్స్ తదితరాల ద్వారా 1,799 ఫిర్యాదులు రాగా 1,766 ఫిర్యాదుల పరిష్కారం పూర్తయినట్లు అధికారులు వివరించారు.

రూ.6.50 లక్షల అక్రమ మద్యం పట్టివేత

తెలంగాణా నుండి రవాణా చేస్తుండగా స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆటోలో తరలిస్తున్న రూ.6.50 లక్షల విలువైన అక్రమ మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. పట్టణంలోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో మైలవరం అసిస్టెంట్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ సి భార్గవ్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ కేసు వివరాలను వెల్లడించారు. బుధవారం తెల్లవారు జామున 5 గంటల సమయంలో తెలంగాణ నుండి తక్కెళ్ళపాడు రోడ్డు మీదుగా అప్పీ ఆటోలో రూ.6.50 లక్షల విలువైన వంద కేసుల మద్యాన్ని తరలిస్తుండగా, సెబ్ సిఐ మణికంఠ రెడ్డి తన సిబ్బంది సహకారంతో పట్టుకున్నారు. మద్యం రవాణా చేస్తున్న ఆటోను స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా, తెలంగాణ నుండి ఇబ్రహీంపట్నం వరకు ఎవరో కిరాయికి మాట్లాడుకున్నారని చెప్పాడు. పోలీసులు అతడిని విచారిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుండి జగ్గయ్యపేట సెబ్ సిఐ మణికంఠ రెడ్డి తన సిబ్బందితో కలిసి సుమారు రూ.80.24 లక్షల విలువైన 2 వేల 51 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సూపరింటెండెంట్ భార్గవ్ తెలిపారు. ఇప్పటికే 76 కేసులు నమోదు చేసి, 93 మందిని అరెస్టు చేశామని, 15 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దీంతోపాటు 250 మందిపై మండల తహశీల్దారు సమక్షంలో బైండోవర్ చేశామని, 11 మందిపై హిస్టరీ షీట్ ఓపెన్ చేశామని తెలిపారు. మీడియా సమావేశంలో జగ్గయ్యపేట సెబ్ సిఐ మణికంఠ రెడ్డి పాల్గొన్నారు.

మూడు పిల్లర్ల నిర్మాణం తర్వాత ఆగిపోయిన గుణదల ఫ్లైవోవర్ (పాతచిత్రం)

రాజకీయ అజెండాగా గుణదల ఫ్లైవోవర్

కథనాలు మధ్య పేజీలో

నలుగురు సిఎంల క్యాబినెట్లలో మంత్రిగా కోనేరు

అట్టహాసంగా కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ శ్రేణులు తమ తమ పార్టీల జెండాలు, బ్యానర్లతో వేలాదిగా పాల్గొన్నాయి. సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సిపిఎం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి చిగురుపాటి బాబూరావు, సిపిఐ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి జి.కోటేశ్వరరావు, కాంగ్రెస్ మైలవరం నియోజకవర్గ అభ్యర్థి బి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, జిల్లా నాయకులు వి.గురునాథం, సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, సిపిఎం నాయకులు పి.కృష్ణ, బి చిన్నారావు, వి.గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆ మూడు పార్టీలకు ఓటేస్తే బిజెపికి వేసినట్లే : ఎఐసిసి పరిశీలకులు మనోజ్ చౌహాన్

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన, వైసిపిలకు ఓట్లేస్తే బిజెపికి వేసినట్లేనని ఎఐసిసి పరిశీలకులు (ఎపి) మనోజ్ చౌహాన్ అన్నారు. విజయవాడ ఆంధ్రరత్నభవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకువస్తామన్నారు. మొదటిసంతకం ప్రత్యేక హోదాపైనే పెడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి వల్లూరు భార్గవ్‌ను, శాసనసభ అభ్యర్థులను మీడియాకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియా వేదిక నేతలు పాల్గొన్నారు.

నేటితో నామినేషన్లు ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థిగా దేవినేని అవినాష్ నాలుగు సెట్లు, కాంగ్రెస్ అభ్యర్థిగా పొనుగుపాటి నాంచారయ్య రెండు సెట్లు, టిడిపి తరపున గద్దె రామోహనరావు, గద్దె క్రాంతి కుమార్, బైభీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థిగా మేడెం విజయ్ శేఖర్, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా జత్తి వసుంధర, స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా అవినాస్ సిద్దెల ఒక్కో సెట్ వేశారు. మైలవరంనకు ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. భారత చైతన్య యూవజన పార్టీ అభ్యర్థి ముప్పసాని భూలక్ష్మి రెండు సెట్లు, టిడిపి అభ్యర్థిగా వసంత వెంకట కష్ణ ప్రసాద్ ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థులుగా పూలిపాక ప్రకాష్ బాబు రెండు సెట్లు, భూక్య కోటేశ్వరరావు రెండు సెట్లు, ప్రత్తి సాయి దాసరథి ఒక సెట్టు నామినేషన్ వేశారు. నందిగామకు వైసిపి అభ్యర్థిగా మొండితోక జగన్మోహన్‌రావు రెండు సెట్లు నామినేషన్ దాఖలు చేశారు. తిరువూరుకు 9 నామినేషన్లు దాఖలయ్యాయి. భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థులుగా సిహెచ్ వెంకటేశ్వరరావు, శ్రీకాకులపు వెంకయ్య, కాంగ్రెస్ అభ్యర్థిగా లాం తాంతియా కుమారి, టిడిపి తరుపున కొలికపూడి శ్రీనివాసరావు, కోట పుల్లమ్మ, స్వతంత్ర్య అభ్యర్థులుగా వి.మెహర్‌బాబా, కొర్లపాటి రవీంద్రబాబు, కొలికపోగు వెంకట్రావు, కె.కష్ణయ్య ఒక్కో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. జగ్గయ్యపేట అసెంబ్లీకి నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. వైసిపి తరపున సామినేని ఉదయభాను మూడు సెట్లు, సామినేని విమల, టిడిపి అభ్యర్థిగా శ్రీరామ్ రాజగోపాల్, స్వతంత్ర అభ్యర్థిగా జిల్లేపల్లి సుధీర్‌బాబు ఒక్కో సెట్ నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లకు సంబంధించి ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.డిల్లీరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

Format C-1
(For Candidate to Publish in Newspapers, TV)
Declaration about Criminal Cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon□bel Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Unior of India & Anr)

Name and Address of Candidate : **SRI RAMA MURTHY ANDE**
Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS PARTY**
Name of Electikon : **LEGISLATIVE ASSEMBLY FOR STATE OF ANDHRA PRADESH**
Name of Constituency : **76 - AVANIGADDA**

I, **SRI RAMA MURTHY ANDE** (Name of Candidate, a candidate for the above mentioned election, declare for public information and following details about my criminal antecedents.

Sl. No.	Cr.No. & Sec. of Law & PS	Date of FIR	Present Status of the Case
1.	118/2013 U/s 353 r/w 34 IPC of Challapalli PS	26-6-2013	PT vide CC No. 355/19
2.	52/2015 U/s 420, 464, 465 467, 468, 471 r/w 120 (B) IPC of Challapalli PS r/w	13-3-2014	UI (Court Stay)
3.	520/2022 U/s 447, 506 34 IPC of Challapalli PS	26-11-2022	UI (Being sent to refer)
4.	110/2017 U/s 341, 506 r/w 34 IPC of Avanigadda PS	02-6-2017	Case was compromised U/s 320(8) Cr.PC at AJFCM court, Avanigadda on 11-12-2021
5.	78/2019 U/s 110 Cr.PC of Avanigadda PS	27-3-2019	Bounded over for good behavior
6.	81/2020 U/s 110 Cr.PC of Avanigadda PS	11-3-2020	Bounded over for good behavior
7.	129/2024 U/s 110 Cr.PC of Avanigadda PS	03-04-2024	Bounded over for good behavior
8.	130/2015 U/s 447, 427, 506 r/w 34 IPC of Nagayalanka PS	30-12-2015	This Case was compounded on 12-01-2018 vide CC No. 443/2016
9.	23/2020 U/s 447, 427, r/w 34 IPC of Challapalli PS	02-02-2020	Case is UI Charge Sheet Filed & CC No. Awaited
10.	40/2018 U/s 452, 307, 427, 506 r/w 34 IPC of Nagayalanka PS	24-3-2018	This case was Compounded on 11-12-2018 vide cc No. 410/2018
11.	117/2017 U/s 447, 427 506, r/w 34 IPC of Nagayalanka PS	22-09-2017	This Case is Acquitted on 02-02-2022 vide CC No. 896/2017
12.	300314/20/2015 Rayidurga PS	3-11	Additional Junior Civil Judge, Rajendra Nagar Court

In the case of election to council of states or election to Legislative Council by MLA's mention the election concerned in place of name of constituency

- SRI RAMA MURTH ANDE

మహారాజశ్రీ కైకలూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఎస్.ఓ.పి.నెం.1/2024

బిట్వీన్:
1. పోలవరపు నాగమణి
2. పోలవరపు వెంకట సత్య వరప్రసాద్
3. నందమూరి జయశ్రీ ... పిటీషనర్స్

మరియు

నిల్ ... రెస్పాండెంట్స్

పోలవరపు (లేటు) కృష్ణమూర్తి గారు చనిపోయినందున వారికి రావలసిన కోరమండల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ మరియు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, వారి వద్ద నుండి రావలసిన షేర్స్ వసూలు నిమిత్తము వారి వారసులు అయిన పిటీషనర్స్ సెక్సషన్ సర్టిఫికెట్ నిమిత్తము పై నెంబరు ఓ.పి. దాఖలు చేయగా జనరల్ నోటీసు నిమిత్తము ది.10-05-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. ఎవరికైననూ ఏ విధమైన ఆక్షేపణలు ఉన్నచో పై వాయిదా తేదీన ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనిచో పై ఓ.పి. పరోక్షమందు తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది: 10-05-2024

కంతేటి నవీన్, కె.మల్లికార్జునరావు
పిటీషనర్స్ తరపు న్యాయవాదులు
విజయవాడ - 7

మహారాజశ్రీ 7వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు, విజయవాడ.
EA 102/2023 in OS 991/2012

Between :
Devakari Surendra Victor ... DHr
And
1) Sankarabathina Jayalakshmi (died)-JDR
2) Sankarabathina Sai Durga Manikanta
3) Batta @ Sankarabathina Aparna Devi
... JDR□s 2 & 3

To,
JDR-2 :- Sankarabathina Sai Durga Manikanta S/o late Kutumba Rao, Hindu, aged about 28 years, D.No. 19-11-11A, Old Raja Rajeswaripet, Vijayawada.
JDR-3 :- Batta @ Sankarabathina Aparna Devi, D/o late Kutumba Rao, Hindu, aged about 31 years, D.No. 19-11-11A, Old Raja Rajeswari pet, Vijayawada.

పై నెంబరు EA 102/2023 లో JDR□s 2 & 3 అయిన మీకు శ్రీ కోర్టువారు అనేక పర్యాయములు నోటీసులు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తూ ఉన్నారు. శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ పై నెంబరు కేసు ది. 08-05-2024వ తేదీన వాయిదా అయివున్నది. కావున ఆ రోజున మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టునందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదాతేది: 8-5-2024

కూరపాటి అనంతబాబు,
పోలిశెట్టి శాంతారామ్
అడ్వకేట్స్,
సెల్ : **98484 58237, 9866224410.**

మహారాజశ్రీ అనకాపల్లి 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 16 / 2022

బిట్వీన్:
సనపల అప్పలనాయుడు . . . వాది
అండ్:
వీరమాచినేని రవీంద్రబాబు మరియొకరు . . . ప్రతివాదులు

దావా సమను

టు:
2వ ప్రతివాది: కొమ్మినేని శ్రీనివాసరావు
తండ్రి మాధవరావు, హిందూ,
వయసు 50 సం॥లు, డో.నెం. 11-2
హనుమాన్‌పేట, క్రిష్ణాజిల్లా.

పై నెంబరు దావాలో శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **09-05-2024 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ తరుపున లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై దావా తీర్మానించబడును.

బోడా రాకేష్ నాయక్
డి.మల్లేశ్వరరావు,
అడ్వకేట్స్, అనకాపల్లి.

మహారాజశ్రీ తిరువూరు అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం. 167/2023 ఇన్
ఓ.యస్. నెం. 355/2023

బెట్వీన్ :-
శ్రీమతి మిట్టపల్లి ధనలక్ష్మి ....పిటీషనరు / వాది
మరియు
తటవర్తి మల్లిఖార్జునరావు ....రెస్పాండెంట్ / ప్రతివాది

టు,
రెస్పాండెంట్ / ప్రతివాది :-
తటవర్తి మల్లిఖార్జునరావు S/o. (లేటు) వెంకటేశ్వరరావు, హిందువు, వయస్సు 41 సం॥లు, వ్యాపారం, రెడ్డిగూడెం గ్రామము & మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా, మైలవరం ప్రిన్సిపల్ జె.సి.జె.సి.

ఈ పిటీషన్లో రెస్పాండెంట్ / ప్రతివాదికి చెందిన స్థిరాస్తిని జప్తు కోరుతూ పిటీషనరు/ వాది దాఖలు చేసిన పిటీషన్లో రెస్పాండెంట్ / ప్రతివాదికి నోటీసు అమలు జరుగు నిమిత్తము ఎన్నిమార్లు బేటా చెల్లించిననూ రెస్పాండెంట్ / ప్రతివాదికి నోటీసులు అమలు జరిగి యుండలేదు. కావున శ్రీ కోర్టు వారు రెస్పాండెంట్ / ప్రతివాదికి నోటీసును పత్రికా ముఖముగా ప్రచురణ పరిపించుట ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు దయచేయించియున్నారు. కావున రెస్పాండెంట్/ ప్రతివాది ది.18.06.2024వ తేదీన ఉదయం గం. 10.30 ని॥లకు తాను స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై కోర్టు వారికి తన సంజాయిషీని తెలుపుకొనవలసియున్నది. వాయిదా రోజున రెస్పాండెంట్ / ప్రతివాది కోర్టుకు రాని ఎడల శ్రీ కోర్టు వారు రెస్పాండెంట్ / ప్రతివాదిని ఎక్స్‌పార్టీ చేసి తన పరోక్షమందు పిటీషన్ ను తీర్మానించెదరని శ్రీ కోర్టు వారి సంజాయిషీ పొంది పత్రికా ముఖముగా ప్రచురణ చేయించడమైనది.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా : ది. 18,06. 2024.

శ్రీ నాగుబండి రామకృష్ణ,
తిరువూరు **అడ్వకేట్, తిరువూరు,**
తేది. 24.04.2024 సెల్ నెం.**9885636625**

మహారాజశ్రీ తిరువూరు అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 355/2023

బెట్వీన్ :-
శ్రీమతి మిట్టపల్లి ధనలక్ష్మి ....వాది
మరియు
తటవర్తి మల్లిఖార్జునరావు .... ప్రతివాది

టు, ప్రతివాది: తటవర్తి మల్లిఖార్జునరావు S/o. (లేటు) వెంకటేశ్వరరావు, హిందువు, వయస్సు 41 సం॥లు, వ్యాపారం, రెడ్డిగూడెం గ్రామము & మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా, మైలవరం ప్రిన్సిపల్ జె.సి.జె.సి.

ఈ దావాలో ప్రతివాదికి సమను అమలు జరుగు నిమిత్తము ఎన్నిమార్లు బేటా చెల్లించిననూ ప్రతివాదికి సమను అమలు జరిగియుండలేదు. కావున శ్రీ కోర్టు వారు ప్రతివాదికి దావా సమను పత్రికా ముఖముగా ప్రచురణ పరిపించుట ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు దయచేయించియున్నారు. కావున ప్రతివాది ది. 18.06.2024వ తేదీన ఉదయం గం. 10.30 ని॥ లకు తాను స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై కోర్టు వారికి తన సంజాయిషీని తెలుపుకొన వలసియున్నది. వాయిదా రోజున ప్రతివాది కోర్టుకు రాని ఎడల శ్రీ కోర్టు వారు ప్రతివాదిని ఎక్స్‌పార్టీ చేసి తన పరోక్షమందు దావాను తీర్మానించెదరని శ్రీ కోర్టు వారి సంజాయిషీ పొంది పత్రికా ముఖముగా ప్రచురణ చేయించడమైనది.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా : ది.18.06.2024.

శ్రీ నాగుబండి రామకృష్ణ,
తిరువూరు **అడ్వకేట్, తిరువూరు,**
తేది. 24.04.2024 సెల్ నెం.**9885636625**

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P. 68/2023

Between:
కుడిపూడి శ్రీధర్ **-పిటిషనర్**
మరియు
కాండ్రేగుల గోవిందబాబు మరియు వగైరాలు
-రెస్పాండెంట్స్

R-2: చాపరాల లక్ష్మి, W/o. వెంకట రంగారావు, డో.నెం. 15/289, హరనాధ్ ప్రెస్ రోడ్డు, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణా జిల్లా - 521301.

పై నెంబరు కేసులో మీ హాజరు నిమిత్తం **ది. 15-05-2024వ తేదీన** శ్రీ కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గానీ, ప్లీడరు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చవలెను.

వాయిదా: 15-05-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

నందెపు చిన వెంకటేశ్వరరావు
కుంచే శ్రీనివాసరావు, అడ్వకేట్స్
అమలాపురం, సెల్: 98854 64893

డాక్యుమెంట్లు పోయినవి

N.T.R. జిల్లా విజయవాడ మండలం, పటమటలంక స్నేహ రెసిడెన్సీ కాపురస్తులయిన గూడూరు రాధాకృష్ణ S/o. రామమోహనరావు అను నాకు పటమట గ్రామములో డొంకరోడ్డు నందు భారతి హోమ్స్ అను అపార్టుమెంటులో II ఫ్లోరులో నాకు ఫ్లాటు కలదు. ఆ ఫ్లాటుకు సంబంధించిన 5009/07 నెంబరు గల డాక్యుమెంటు మరియు లింకు డాక్యుమెంట్సు, 5-2-23న పటమటలంక నుండి పటమట బైకు మీద వస్తుండగా మార్గమధ్యలో పోయినవి. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలియచేయగలరు.

98483 40560

Before of the Hon□ble Deputy Registrar of Chits: Bapatla
ARC NO: 9/2023

Between:
M/s Margadarsi Chit Fund Pvt Ltd,
Chirala Rep by its Branch Manager
....Disputant
And
KODURI. ISMAYELU & Others
.......Opponents

Opponent No-1
KODURI. ISMAYELU,
S/O K. PURUSHOTHAM, AGED 35 YEARS, W/AS POLICE CONSTABLE, AR-1339, 0/0 A.R. INTELLIGENCE SECURITY WING, GOLLAPUDI, VIJAYAWADA, NTR DISTRICT, R/O D.NO:278, OPP:ANKAMMA TALLI NILAYAM, SUJATHA NAGAR, ONGOLE POST, PRAKASAM DISTRICT,

పై నెంబర్ దావాలో Diputant కంపెనీ వారికి రావాలిసిన బాకీ రు: 9,08,003/- కొరకు Dispute దాఖలు చేసి వున్నారు. సదరు దావా లో 1వ Opponent అయిన మీరూ మీయొక్క హాజరు నిమిత్తం ది: 06-05-2024వ తేదిన వాయిదా అయ్యీ వున్నది. పైదావాలో మీకు ఆక్షేపణలు వున్నయెడల అ రోజున అనగా ది :06-05-2024వ మధ్యానం: 2:00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, బాపట్ల వారి ఎదుట హాజరై తెలియ పరచుకొనవలెను లేనియెడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

The Deputy Registrar of Chits
District Registrar office Bapatla

Before of the Hon□ble Deputy Registrar of Chits: Bapatla
ARC NO:10/2023

Between:
M/s Margadarsi Chit Fund Pvt Ltd,
Chirala Rep by its Branch Manager

...Disputant
And
M/S VASAVI PIPES Rep by 1st Partner Konduru Sunil & Others ...... Opponents

Opponent No-1
M/S VASAVI PIPES, REP BY ITS PARTNER-1 KONDURU SUNIL & PARTNER-2 KONDURU ANURADHA, D.NO:135/B, IRON COMPLEX, RAMALAYAM ROAD, BHAVANI PURAM, VIJAYAWADA, KRISHNA DISTRICT., R/O D.NO:21-10/3-104A, SRWA NO 321, MSN RESIDENCY, 2ND FLOOR, SRI NAGAR COLONY, S. N. PURAM, VIJAYAWADIA, KRISHNA DISTRICT.

Opponent No-5: KONDURU SUNIL S/O K. VISWESWARA RAO, W/AS PARNTNER-1, O/O M/S VASAVI PIPES, D.NO:35/B, IRON COMPLEX, RAMALAYAM ROAD, BHAVANI PURAM, VIJAYAWADA, KRISHNA DISTRICT, R/O D.NO:21-10/3-104A, SRWA NO:321, MSN RESIDENCY, 2ND FLOOR, SRI NAGAR COLONY, S. N. PURAM, VIJAYAWADA, KRISHNA DISTRICT.

Opponent No-6 :KONDURU ANURADHA,W/O K. SUNIL, A/A 45 YEARS, W/AS PARTNER-II, O/O VASAVI PIPES, D.NO:135/8, IRON COMPLEX, RAMALAYAM ROAD, BHAVANI PURAM, VIJAYAWADA, KRISHNA DISTRICT., R/O D.NO:21-10/3-104A, SRWA NO:321. MSN RESIDENCY, 2ND FLOOR, SRI NAGAR COLONY, S. N. PURAM, VIJAYAWADA, KRISHNA DISTRICT.

పై నెంబర్ దావా లో Diputant కంపెనీ వారికి రావాలిసిన బాకీ రు: 8,45,393/- కొరకు Dispute దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో 1,5 & 6వ Opponents అయిన మీరూ మీయొక్క హాజరు నిమిత్తం ది:06-05-2024 వ తేది న వాయిదా అయ్యీ వున్నది. పై దావాలో మీకు ఆక్షేపణలు వున్నయెడల ఆరోజున అనగా 06-05-2024వ మధ్యానం:2:00గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, బాపట్ల వారి ఎదుటా హాజరై తెలియ పరచుకొనవలెను లేనియెడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

The Deputy Registrar of Chits

కృష్ణాలో నామినేషన్ల జోరు

యార్లగడ్డ నామినేషన్

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గంలో బుధవారం నామినేషన్ల కార్యక్రమం కోలాహలంగా సాగింది. వైసిపి నుంచి వల్లభనేని వంశీమోహన్, టిడిపి నుంచి యార్లగడ్డ వెంకట్రావు మరో నామినేషన్ వేశారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి పొట్లూరి రవీంద్ర కుమార్, ఇండిపెండెంట్‌లుగా గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, వల్లభనేని మోహన్ వంశీకృష్ణ, సర్నాల విజయదుర్గ, కె.శివ దుర్గాప్రసాద్, పొట్లూరి శ్రీదేవి నామినేషన్లు దాఖలు చేశారు. తెలుగు రాధికా సమితి పార్టీ నుంచి తాడంకి జగదీష్ రామచంద్రరావు నామినేషన్‌ను ఎన్నికల అధికారి గీతాంజలి శర్మకు అందజేశారు. యార్లగడ్డ వెంకట్రావు నామినేషన్ సందర్భంగా గన్నవరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల నుంచి ఆటోలు, కార్లు, ఇతర వాహనాల్లో వేలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. ఉదయం 9 గంటలకు విజయవాడలోని ఇంటి వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎనికెపాడు, ప్రసాదంపాడు మీదుగా నిడమానూరు వద్దకు చేరుకోగా స్థానిక పార్టీ నాయకులు యువకులు, గజమాల వేశారు. అక్కడి నుంచి గూడవల్లి మీదుగా కేసరపల్లి, దుర్గాపురం హెచ్‌సిఎల్ కంపెనీ వద్దకు చేరింది. రెండు గంటల పాటు రహదారులపై ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పోలీసులు ఎటువంటి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టకపోవడంతో గన్నవరంలో ట్రాఫిక్ పెద్దఎత్తున స్తంభించింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

జోగి రమేష్ నామినేషన్

పెడన: వైసిపి పెడన అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము) రిటర్నింగ్ అధికారి వెంకటరమయ్యకు నామినేషన్ పత్రాలు బుధవారం అందజేశారు. అంతకుముందు గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలో వేంచేసి ఉన్న కొండలమ్మ అమ్మవారి దర్శించుకుని అనంతరం ర్యాలీగా బయలుదేరి తోటమూలలోని తాసిల్దార్ కార్యాలయంకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **కంకిపాడు:** పెనమలూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి జోగి రమేష్ తాడిగడప వంద అడుగుల రోడ్డు వద్ద నుంచి పెనమలూరు తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం నామినేషన్ పత్రాలు అందజేశారు. **పెదపారుపూడి:** పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డివై దాస్ బుధవారం ఎన్నికల అధికారి వి.శ్రీదేవికి నామినేషన్ పత్రాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జనసేన, బిజెపి బలపరిచిన టిడిపి అభ్యర్థి వర్ల కుమార్‌రాజా స్థానిక గృహం వద్ద నుండి ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం నామినేషన్ పత్రాలు అందజేశారు.


డివై దాస్ నామినేషన్

ఆరో రోజు 57 దాఖలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో నామినేషన్ల స్వీకరణ 6వ రోజు బుధవారం మొత్తం 57 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మచిలీపట్నం పార్లమెంటు స్థానానికి పరిటాల వెంకట ఫణి బాబు, జై భీమ్‌రావు భారత్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, వల్లభనేని బాలశౌరి, జనసేన పార్టీ అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్లు, గొల్లు కృష్ణ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఒక సెట్ నామినేషన్, భాస్కర్ రావు సైకం, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, గాంధీ ధనేకుల, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.గన్నవరం అసెంబ్లీ స్థానానికి వల్లభనేని వంశీ మోహన్, వైఎస్ఆర్సిపి, ఒక సెట్ నామినేషన్, గుంటుపల్లి ఉమామహేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, వల్లభనేని మోహన్ వంశీకృష్ణ, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, సర్నాల విజయదుర్గ, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, శివ దుర్గ వరప్రసాద్ కొనగల, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, వెంకట్రావు యార్లగడ్డ, టిడిపి తరపున ఒక సెట్ నామినేషన్, రవీంద్ర కుమార్ పొట్లూరి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అధవాలె) తరపున ఒక సెట్ నామినేషన్, శ్రీదేవి పొట్లూరి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, తాడంకి జగదీష్ రామచంద్రరావు, తెలుగు రాజాధికార సమితి పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, దాఖలు చేశారు అలాగే గుడివాడ అసెంబ్లీ స్థానానికి సింగవరపు జోసెఫ్, జై భీమ్‌రావు భారత్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, పంది నాగార్జున, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, అంబేద్కర్ గుండాబత్తిన, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, ఏచూరి వేణుగోపాలరావు, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, మీగడ రాము, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, దాఖలు చేశారు.పెడన అసెంబ్లీ స్థానానికి కాగిత కృష్ణ ప్రసాద్, టిడిపి ఒక సెట్ నామినేషన్, కాగిత శిరీష టిడిపి ఒక సెట్ నామినేషన్, రమేష్ ఉప్పాల(రాము), వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున 2 సెట్ల నామినేషన్లు, హారిక ఉప్పాల, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మూడు సెట్ల నామినేషన్లు, దాఖలు చేశారు మచిలీపట్నం అసెంబ్లీ స్థానానికి కొల్లు రవీంద్ర, టిడిపి 3 సెట్ల నామినేషన్లు, కొల్లు నీలిమ, టిడిపి మూడు సెట్ల నామినేషన్లు, సౌదాడ బాలాజీ, బహుజన్ సమాజ్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, అబ్దుల్ మతీన్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, దాఖలు చేశారు అవనిగడ్డ అసెంబ్లీ స్థానానికి శ్రీరామ మూర్తి అందె, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున రెండు సెట్ల నామినేషన్స్, అందె శ్రీవాణి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, సముద్రాల అంబేద్కర్, జై భీమ్ రావు భారత్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, రమేష్ బాబు సింహాద్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రెండు సెట్ల నామినేషన్లు, వికాస్ సింహాద్రి, వైఎస్ఆర్సిపి, ఒక సెట్ నామినేషన్, మండలి వెంకట్రావు, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, దాఖలు చేశారు.పామర్రు అసెంబ్లీ స్థానానికి వర్ల కుమార్ రాజా, టిడిపి, ఒక సెట్ నామినేషన్, జ్ఞానమణి కైలే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, కొడాలి సునీల జై భీమ్‌రావు భారత్ తరపున ఒక సెట్ నామినేషన్, దొవారి ఏసుదాస్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఒక సెట్ నామినేషన్, దొవారి అమర్నాథ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఒక సెట్ నామినేషన్, పత్రాలు అందించారు.పెనమలూరు అసెంబ్లీ స్థానానికి సతీష్ జొన్నలగడ్డ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, మరదాని విజ్ఞయ్య, జై మహాభారత్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, జోగి రమేష్, వైసిపి తరపున నాలుగు సెట్ల నామినేషన్లు, జోగి రాజీవ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రెండు సెట్ల నామినేషన్లు, బోడె ప్రసాద్, టిడిపి, ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

జిల్లా టాపర్ భానుప్రసన్నకు సత్కారం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పదో తరగతి ఫలితాలలో కృష్ణాజిల్లాలో 590 మార్కులు సాధించిన గుడివాడ ఏకేటిపి ఎంజిహెచ్ హైస్కూల్ విద్యార్థి అల్లంపల్లి భానుప్రసన్న కృష్ణాజిల్లా టాపర్ గా ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ విద్యార్థిని బుధవారం మచిలీపట్నంలోని డీఈఓ ఛాంబర్ లో కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ విద్యార్థికి ఉన్నత చదువుకి అవసరమైన సహాయాన్ని, సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు.అలాగే దావా వెంకట నాగేంద్ర ప్రసాద్ హైదరాబాద్ సహకారంతో విద్యార్థినికి పది వేల రూపాయలు పారితోషకమును అందించారు. విద్యార్థి తండ్రి అల్లంపల్లి రాంబాబు రోజువారి తాపీ పనులు చేసుకుంటూ, జీవనాన్ని సాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమామహేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు దుర్గా ప్రసన్న, హుమేమా సుల్తానా, ఘంటసాల మండల విద్యాశాఖ అధికారి మోమిన్, ఆప్ కాస్ట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

120 మందికి అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక లయన్స్ సేవా భవనంలో 120 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వసుమర్తి గాంధీ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులచే అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పెరుమాళ్ళ, కార్యదర్శి చలసాని శ్రీధర్, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వై పి సి ప్రసాద్, వల్లభనేని సుబ్బారావు చౌదరి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గుడివాడ : ఆటోనగర్‌కు చెందిన వివిధ కార్మిక సంఘాలకు చెందిన కార్మికులతో ఏఐటియుసి కమిటి అధ్యక్ష, కార్యదర్శులుగా జి.ముసలయ్య, కె.సురేష్‌లను ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్‌బాబు తెలిపారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని సిపిఐ, ఏఐటియుసి గుడివాడ నియోజకవర్గ కార్యాలయంలో ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్‌బాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోనగర్‌కి చెందిన వివిధ యూనియన్‌లకు చెందిన కమిటి సభ్యులు కమిటి అధ్యక్షుడిగా జి.ముసలయ్య, కార్యదర్శిగా కె.సురేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, సభ్యులు రంజిత్‌కుమార్, బాలు, ధనుష్, సన్నీ, సంతోష్‌కుమార్, విజయ్‌కుమార్, నానిబాబు, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

రజనీకి డాక్టరేట్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల అధ్యాపకురాలు వి.రజనీకి డాక్టరేట్ లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు బుధవారం తెలిపారు. ఫార్మసీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న రజని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి పిహెచ్‌డి అందుకున్నారు. ఆమె ఫార్ములేషన్ ఎవాల్యూయేషన్ ఆఫ్ బై లేయర్డ్ టాబ్లెట్స్ ఆఫ్ సమ్ సెలెక్టెడ్ యాంటీ డయాబెటిక్ డ్రగ్స్ అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధన డయాబెటిస్ వ్యాధికి నూతన ఔషధాలను రూపొందించడంలో ఎంతో దోహదపడుతుంది. బయోటెక్నాలజీ విభాగంలో ఆంధ్ర విశ్వ విద్యాలయ అధ్యాపకులు ప్రొఫెసర్ వై.రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో పరిశోధనా గ్రంథం సమర్పించి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా రజనీకి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్‌రావు, చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరిపల్లి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వి.సత్యనారాయణ తదితరులు అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థి వడ్డాది ప్రచారం

ప్రజాశక్తి-గుడివాడ : ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గుడివాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్డాది గోవిందరావు(రాజేష్) పార్టీ ఇన్‌చార్జి శిష్లా దత్తాత్రేయులుతో కలిసి స్థానిక ముబారక్ సెంటర్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు దగాని నిశ్చల, మధుకృష్ణ, వడ్డాది శివకృష్ణ, కొనిరెడ్డి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

'బిసి సంఘం అధ్యక్షునిగా నరసింహారావే కొనసాగుతారు'

ప్రజాశక్తి-గుడివాడ: బిసి సంఘాలు ఏర్పాటు చేసుకున్న సంఘం ఏ పార్టీతో సంబంధం ఉండదని గుడివాడ నియోజవర్గ బిసి సంఘం అధ్యక్షుడుగా దారం నరసింహారావే కొనసాగుతారని టిడిపి బిసి సంఘం నేతలు తెలిపారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో బిసి సంఘం నేతలు మాట్లాడుతూ దారం నరసింహారావు వైసిపికి రాజీనామా చేసి టిడిపిలోకి వస్తే ఆయనను బిసి సంఘం అధ్యక్షుడిగా తొలగిస్తున్నట్లు వైసిపికి చెందినిన బిసి సంఘం గౌరవాధ్యక్షుడు రావులకొల్లు మల్లేశ్వరరావు ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. కొడాలి నాని మంత్రి అయిన తరువాత ప్రకటించిన నాగవరప్పాడు, మందపాడు కమ్యూనిటీ హాల్ విషయంలో మోసం చేశారన్నారు. అందుకే దారం వైసిపి వీడి టిడిపిలోకి రావడం జరిగిందన్నారు. బిసి సంఘం అనేది బిసిల కోసం ఏర్పాటు చేసుకున్నదని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి బిసి సంఘం నాయకులు నెరుసు చింతయ్య, వసంతవాడ దుర్గారావు, మజ్జాడ నాగరాజు, యర్రగడ్డ సుధారాణి, మడకా అరవింద్, కోలవెన్ను గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-చల్లపల్లి: రాష్ట్రంలో వైసీపీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బుధవారం చల్లపల్లిలోని సంత బజారు రోడ్డులో ఉన్న మహబూబ్ సుభాని జెండా చెట్టు వద్ద వైసీపీ ముస్లిం మైనారిటీ నాయకులు మహమ్మద్ కమాల్, సయ్యద్ జబీర్, షేక్ రసూల్ ఫరోీ ఆధ్వర్యంలో వైసీపీ ముస్లిం నాయకులు ప్రార్థనలు చేశారు. అవనిగడ్డ ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్ బాబు, మచిలీపట్నం ఎంపీగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ ఘన విజయాలు సాధించాలని ప్రార్థించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
గురువారం
25 ఏప్రిల్ 2024

కొడాలి ప్రచారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని శేరీదగ్గు మిల్లి, చినగొన్నూరు గ్రామాల్లో గడపగడప ప్రచార కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే కొడాలి నాని నిర్వహించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ ఫ్యాన్‌కు ఓటేస్తేనే రాష్ట్రంలో అక్కచెల్లెమ్మ రాజ్యం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంఓల ఎన్నికల ప్రచారంలో గుడ్లవల్లేరు మండల వైసీపీ అధ్యక్షుడు శాయన రవి, ఎంపీపీ కొడాలి సురేష్, వైస్ ఎంపీపీ పోలగాని రమాదేవి, సీనియర్ వైసీపీ నాయకులు పాలేటి చంటి, జిల్లా వ్యవసాయ కమిటీ సలహాదారు పెన్నేరు ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

కవి గళం

ఇంకు చుక్క

ఆద్యంతాలను నిర్ణయించే ఓ ఓటరు
మహాశయా!
ఐదు సంవత్సరాలు గిర్రున తిరిగాయి
మాటల యుద్ధాలు
మళ్లీ మొదలయ్యాయి
వాగ్దానాలు వరాల
వానలై కురుస్తున్నాయి
వందలాది మైకులతో మీకోసం మేము
ఉన్నాం అంటూ
అందరూ మా బంధువులే అంటూ
విందు ముందు చిందులను కానుకలుగా
సమర్పిస్తూ
ప్రలోభాల పర్వాలు మొదలయ్యాయి
వంశపారంపర్య కుల పదవులు పావులు
కదుపుతున్నాయి

ఆలకించు ప్రళయి వికృత
శబ్ద జాలాన్ని!
ఆలోచించు అభివృద్ధి పథ నిర్దేశమనే
లక్షణాన్ని !
ఇంకు చుక్క కాదది నీ భవితకు సంకేత
చిహ్నం !
నీ వేలు చూపించే నాయకుడే ! నీ పాలిట
దైవం !
మత్సరం, పశుత్వం, ధనదాహం, అధికార
మోహంలేని
నాయకుడిని ఎంచుకునే వేళ యిది !

మన భావితరాలకు నీ వేలు చూపించే
న్యాయమార్గం ఇది !
ప్రలోభానికి లొంగక, విలువలను విడనాడక
నీ వేలిని చూపించి మంచి వాణ్ణి ఎన్నుకో
నీ భవితను మార్చుకో...

- ఉన్నవ గణేష్

భూలక్ష్మి నామినేషన్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : భారత చైతన్య యువజన పార్టీ మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముప్పసాని భూలక్ష్మి యాదవ్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. మైలవరం నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఎమ్మెల్యేలుగా వెల్లంకి విశ్వేశ్వరరావు, నిమ్మగడ్డ సత్యనారాయణ, కోమటి భాస్కరరావు, జె.రమేష్ బాబు, వడ్డే శోభనాద్రీశ్వరరావు, చనుమోలు వెంకటరావు, దేవినేని ఉమామహేశ్వరరావు, వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గెలిచారు. ఆరు దశాబ్దాల తరువాత మొట్టమొదటిసారిగా ఒక మహిళ అభ్యర్థి పోటీ చేయడంపై చర్చనీయాంశమైంది.

నలుగురు సిఎంల క్యాబినెట్లలో మంత్రిగా కోనేరు రంగారావు



ప్రజాశక్తి - తిరువూరు

తిరువూరు నియోజవర్గానికి ఎంతో ఘన చరిత్ర ఉంది. వేర్వేరు పార్టీల నుండి తండ్రీ కొడుకులు ఎన్నికలలో ఒకరిపై ఒకరు పోటీపడి దేశంలోనే నేటికీ చర్చనీయాంశంగా ఉంది. కమ్యూనిస్టు పార్టీ నుండి కొడుకు, కాంగ్రెస్ పార్టీ నుండి తండ్రి తలపడ్డారు. అలాగే ఒకే వ్యక్తి నలుగురు ముఖ్యమంత్రుల క్యాబినెట్లలో ఐదు శాఖలకు మంత్రి పదవులను పొందిన చరిత్ర కూడా ఉంది. ఈ ఘనత కోనేరు రంగారావుకు దక్కుతుంది. అందుకే తిరువూరుకు ఓ ప్రత్యేకత ఉంది. భౌగోళికంగా తెలంగాణ సరిహద్దు ఉన్న ఈ నియోజకవర్గం అభివృద్ధిలో కూడా ఆమడదూరంలో ఉంది.

1952 నుండి పరిశీలిస్తే....ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రం ఖమ్మం, ఎపి రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లాలను ఆనుకుని ఉన్న వెనుకబడిన ప్రాంతం తిరువూరు నియోజకవర్గం. తిరువూరు, మైలవరం తాలూకాలతో కలిపి 1952లో తిరువూరు నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గాల పునర్విభజనలో మైలవరం తాలూకాను తిరువూరు నియోజవర్గం నుండి వేరుచేశారు. అప్పుడు తిరువూరు, విస్సన్నపేట తాలూకాల (మండలాలు వచ్చాక తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, చాట్రాయి మండలాలు)తో ఈ నియోజకవర్గం 2009 వరకు మార్పులు లేకుండా కొనసాగింది. తొలుత ఇది జనరల్ నియోజకవర్గంగా ఉండేది. 1952లో జరిగిన మొట్టమొదటి శాసనసభ ఎన్నికల్లో ఈనియోజకవర్గం నుండి పోటీచేసిన అభ్యర్థులు తండ్రీ కొడుకులు కావడం ప్రత్యేకతను సంతరించుకుంది. కమ్యూనిస్టు పార్టీ తరపున పేట రామారావు (కుమారుడు), కాంగ్రెస్ పార్టీ తరపున పేట బాపయ్య (తండ్రి) తలపడ్డారు. ఈఇద్దరూ

మొట్టమొదటగా గెలిచింది కమ్యూనిస్టు అభ్యర్థే

జాతీయోద్యమంలో పాల్గొన్న వారే. ప్రజలు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి పేట రామారావును గెలిపించారు. ఇలా మొదటి సారిగా ఈనియోజకవర్గ నుంచి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి గెలుపొందారు. 1955లో నియోజకవర్గాల పునర్విభజన అనంతరం జరిగిన ద్వితీయ ఎన్నికల్లో మళ్లీ ఈతండ్రీ కొడుకులు పోటీపడ్డారు. ఈసారి బాపయ్య విజయం సాధించారు. 1962లో జరిగిన మూడో సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పేట బాపయ్య, కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా సుంకర వీరభద్రరావు పోటీపడ్డారు. వీరభద్రరావుపై బాపయ్య నెగ్గారు. 1967లో తిరువూరు నియోజవర్గాన్ని ఎస్‌సి రిజర్వ్‌డ్ చేశారు. ఈఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వేముల కూర్మయ్య, సిపిఎం అభ్యర్థిగా భీమాల సంజీవయ్య, సిపిఐ అభ్యర్థిగా ఇనపనూరి వెంకటస్వామి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా బూరుగు బిక్షపతి తలపడగా, వేముల కూర్మయ్య విజయం సాధించారు. 1969లో కాంగ్రెస్ అభ్యర్థిగా కోట రామయ్య, స్వతంత్ర అభ్యర్థిగా భీమాల సంజీవయ్య పోటీపడగా ప్రజలు రామయ్యను గెలిపించారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులుగా మళ్లీ ఈఇద్దరే తలపడగా రెండోసారి కూడా రామయ్య విజయం సాధించారు. 1978కి వచ్చేసరికి దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోవడంతో బ్రహ్మనందరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున కోట రామయ్య, ఇందిరా కాంగ్రెస్ పార్టీ తరపున వక్కలగడ్డ ఆదాం, జనతా పార్టీ తరపున కోట పున్నయ్య బరిలో దిగగా, జనతాపార్టీ అభ్యర్థిని సిపిఎం బలపరిచింది. ఈఎన్నికలలో ఆదాం గెలిచారు. 1982లో రాష్ట్రంలో ప్రముఖ సినీ హీరో

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	సమీప ప్రత్యర్థి	పార్టీ	మెజారిటీ
1952 (జనరల్)	పి.రామారావు	సిపిఐ	పి.బాపయ్య	కాంగ్రెస్	21,703
1955	పి.బాపయ్య	కాంగ్రెస్	పి.రామారావు	సిపిఐ	2,830
1962	పి.బాపయ్య	కాంగ్రెస్	ఎస్.వి.రావు	సిపిఐ	3,143
1967 (ఎస్‌సి)	వేముల కూర్మయ్య	కాంగ్రెస్	బి.సంజీవి	సిపిఎం	10,443
1970 (ఉ.ఎ.)	కోట రామయ్య	ఇండి	బి.సంజీవి	ఇండి	21,776
1972	కోట రామయ్య	కాంగ్రెస్	బి.సంజీవి	ఇండి	11,597
1978	వక్కలగడ్డ ఆదాం	కాంగ్రెస్ ఐ	తోట పున్నయ్య	జనతా	5,284
1983	మిర్యాల పూర్ణానందం	టిడిపి	శ్రీకంతయ్య	కాంగ్రెస్	2,513
1985	పిట్టా వెంకటరత్నం	టిడిపి	ఎం.రాఘవులు	కాంగ్రెస్	11,953
1989	కోనేరు రంగారావు	కాంగ్రెస్ ఐ	రవీంద్రనాథ్	టిడిపి	1,995
1994	నల్లగట్ల స్వామిదాసు	టిడిపి	కోనేరు రంగారావు	కాంగ్రెస్	7,986
1999	నల్లగట్ల స్వామిదాసు	టిడిపి	కోనేరు రంగారావు	కాంగ్రెస్	1,083
2004	కోనేరు రంగారావు	కాంగ్రెస్ ఐ	నల్లగట్ల స్వామిదాసు	టిడిపి	16,769
2009	డి.పద్మజ్యోతి	కాంగ్రెస్ ఐ	నల్లగట్ల స్వామిదాసు	టిడిపి	265
2014	కె.రక్షణ నిధి	వైసిపి	నల్లగట్ల స్వామిదాసు	టిడిపి	1,676
2019	కె.రక్షణ నిధి	వైసిపి	కె.ఎస్.జవహర్	టిడిపి	10,835


బాపయ్య

రామారావు

రంగారావు

స్వామిదాసు

రక్షణనిధి

ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. అలా 1983లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దార్ల కాంతయ్య, టిడిపి అభ్యర్థి మిర్యాల పూర్ణానందం, సిపిఎం అభ్యర్థి బి.జె.సుందరరావు పోటీ చేయగా, పూర్ణానంద గెలుపొందారు. టిడిపి ప్రభుత్వాన్ని నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటు పొడవడంతో 1985లో మధ్యంతర ఎన్నికలు జరిగాయి. ఈఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా పిట్టా వెంకటరత్నం, కాంగ్రెస్ అభ్యర్థిగా మోదుగు రాఘవులు బరిలోకి దిగారు. సిపిఎం, సిపిఐ...టిడిపికి మద్దతు ఇవ్వగా పిట్టా వెంకటరత్నం గెలుపొందారు. 1989లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కొత్తపల్లి రవీందర్‌నాథ్‌పై కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోనేరు రంగారావు విజయం సాధించారు. ఐదు శాఖలతో మంత్రి పదవి అలంకరించిన కోనేరు రంగారావు 1994లో జరిగిన ఎన్నికల్లో సిపిఎం, సిపిఐ మద్దతుతో పోటీచేసిన టిడిపి అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ చేతిలో ఓడిపోయారు. 1999లో జరిగిన ఎన్నికల్లో కూడా టిడిపి అభ్యర్థిగా తిరిగి నలగట్ల పోటీచేసి రంగారావుపై గెలుపొందారు. ఈ ఎన్నికలలో సిపిఎం అభ్యర్థి మర్సకట్ల ప్రభాకరరావు సిపిఐ మద్దతుతో పోటీ చేశారు. 2004లో జరిగిన ఎన్నికల్లో సిపిఎం, సిపిఐ మద్దతుతో పోటీచేసిన కోనేరు రంగారావు... టిడిపి నుండి మూడోసారి పోటీ చేసిన స్వామిదాసుపై విజయం సాధించారు. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ప్రభుత్వంలో పురపాలక శాఖ మంత్రిగా ఐదేళ్ల పనిచేశారు. 2009లో దేశవ్యాప్తంగా జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో తిరువూరు నియోజకవర్గంలో చేర్పులు జరిగాయి. మైలవరం నియోజకవర్గంలో 90 శాతంగా ఉన్న ఎ.కొండూరు మండలాన్ని పూర్తిగా, పాక్షికంగా గంపలగూడెం మండలంలో ఉన్న కొన్ని గ్రామాలను కలిపి తిరువూరు నియోజకవర్గంలో కలిపారు. అప్పటివరకు ఈనియోజకవర్గంలో ఉన్న చాట్రాయి మండలాన్ని నూజివీడు నియోజకవర్గంలో కలిపారు. పాక్షికంగా ఉన్న రెడ్డిగూడెం మండలంలోని కొన్ని గ్రామాలను తిరువూరు నియోజకవర్గం నుండి తొలగించి మైలవరం నియోజక వర్గంలో కలిపారు. మొత్తంగా పూర్తిస్థాయిలో తిరువూరు, ఎ.కొండూరు, గంపలగూడెం, విస్సన్నపేట మండలాలతో కలిపి ఏర్పాటైన తిరువూరు నియోజకవర్గం నుండి 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దిరిశం పద్మ జ్యోతి, టిడిపి అభ్యర్థిగా నల్లగట్ల స్వామిదాసు పోటీపడగా, పద్మజ్యోతి గెలుపొందారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసుపై వైసిపి అభ్యర్థి కె.రక్షణనిధి గెలుపొందారు. 2019లో వైసిపి అభ్యర్థిగా తిరిగి రెండోసారి పోటీచేసిన రక్షణనిధి... టిడిపి అభ్యర్థి కొత్తపల్లి జవహర్‌పై గెలుపొందారు.

ఎవరికి దక్కని మంత్రి పదవులు కోనేరు కే అవకాశం

1952 నుండి 16 సార్లు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థుల్లో రాష్ట్ర మంత్రులుగా ఎవరికీ దక్కని అవకాశం కోనేరు రంగారావుకు దక్కింది. 1989-94 వరకు ముఖ్యమంత్రులుగా చేసిన మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధన రెడ్డి, కోట్ల విజయభాస్కర రెడ్డి క్యాబినెట్లలో కోనేరు రంగారావు దేవాదాయ ధర్మాదాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, హోం శాఖల మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా కోనేరు రంగారావు పదవులు అలంకరించారు. 2004లో ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో కోనేరు రంగారావు పురపాలక శాఖ మంత్రిగా పనిచేశారు. అదే సమయంలో వామపక్షాల ఆధ్వర్యంలో ఎగిసిన భూ పోరాటంతో అర్హులైన పేదలకు భూములు పంపిణీ చేసేందుకు సిఎం వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన భూ సిఫారసుల కమిటీకి కోనేరు చైర్మన్‌గా నియమితులయ్యారు.

ఎపికి ద్రోహం చేసిన పార్టీలను ఓడించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి నరసింహారావు

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలను ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు పిలుపునిచ్చారు. ఇండియా వేదిక బలపరిచిన గన్నవరం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు సావరగూడెంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారాన్ని నరసింహారావు ప్రారంభించి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై వెంకటేశ్వరరావు పోరాటం చేసి వాటి పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో సావరగూడెం గ్రామానికి పోరాట గడ్డ అనే పేరు ఉందన్నారు. రైతాంగ సమస్యలపై కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు మద్దుకూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎంతోమంది ఉద్యమాలు చేసి సమస్యల పరిష్కారానికి కషి చేశారని తెలిపారు. ఇళ్ల స్థలాల సమస్యపై పోరాటం చేశారన్నారు. అనంతరం ఉంగుటూరుకు చెందిన జజ్జవరపు అబ్రహం, ప్రజానాట్యమండలి జానపద డప్పుల బృందం సావరగూడెం, ముస్తాబాద రైల్వే కాలనీల్లో డప్పులతో కోలాహలంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో గ్రామ సీనియర్ నాయకులు పాలడుగు వెంకట రత్నం, పాలడుగు జగదేశ్వరరావు, లంకా గంగాధరరావు పాల్గొన్నారు. గ్రామ సెంటర్లో జరిగిన సభలో అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మతోన్మాద బిజెపిని ఎదిరించే శక్తి సిపిఎం, ఇండియా వేదికకు మాత్రమే ఉందన్నారు. సామరగూడెం గ్రామంలో ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కావాలంటే సిపిఎంకు ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కైలే ఏసుదాస్, కళ్లం రాంబాబు, బి.వి.శ్రీనివాసరావు, కరీముల్లా, బొద్దు బాలసౌరి, పుణుకుమాటి ఆంటోనీ, రవిబాబు, వాకదాని సీతయ్య, కళ్లం కోటయ్య, నాగరాజు, లంకె నాగేశ్వరరావు, కాటూరి దుర్గా ప్రసాద్, అనిల్, మెర్సిరాజు, శ్యాంప్రసాద్, మీరావాలి పాల్గొన్నారు.

సావరగూడెంలో సాగుతున్న ఎన్నికల ప్రచారం

విజయవాడ అభివృద్ధికి కమ్యూనిస్టులను గెలిపించండి

సిపిఎం 'సెంట్రల్' అభ్యర్థి బాబూరావు

ఓటర్లతో మాట్లాడుతున్న సిపిఎం అభ్యర్థి బాబూరావు

ప్రజాశక్తి-అజిత్ సింగ్‌నగర్: విజయవాడ అభివృద్ధి జరగాలంటే కమ్యూనిస్టులకు మద్దతు ఇవ్వాలని ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు కోరారు. బుధవారం 64వ డివిజన్ కండ్రిక పరిదిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగ్‌నగర్ దగ్గర నుండి రాజీవ్ నగర్ కండ్రిక వరకు ఎలాంటి అభివృద్ధి జరిగినా కమ్యూనిస్టులు కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో జరిగిందేనన్నారు. పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన ఘనత కమ్యూనిస్టులకే దక్కుతుందన్నారు. టిడిపి, వైసిపి ఎమ్మెల్యేలు విజయవాడకు ఎలాంటి అభివృద్ధి చేశారో బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు. భూకబ్జాలు, దౌర్జన్యాలు చేసే వారికి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్న టిడిపి, వైసిపి, జనసేన పార్టీలను ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి వల్ల ప్రజలకు పన్నుల భారాలు తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులకు ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, కె.దుర్గారావు, కె.శ్రీదేవి, చింతల శీను, ఎస్‌కె పీరు, నాగేశ్వరరావు, రాంబాబు, సాంబిరెడ్డి, అమ్ములు, ఝాన్సీ పాల్గొన్నారు.

రాజకీయ అజెండాగా గుణదల ఫ్లైవోవర్

- నిర్మాణం పూర్తి చేయడంలో వైసిపి, టిడిపి నిర్లక్ష్యం
- ఎన్నో పోరాటాలు నిర్వహించిన పౌర సంక్షేమ సంఘం

15 ఏళ్ల క్రితం పనులు ప్రారంభం

మొండిగోడలుగా మిగిలిపోయిన గుణదల ఫ్లైవోవర్ వద్ద ప్రజలతో కలిసి నిరసన తెలుపుతున్న పౌర సంక్షేమ సంఘం నేతలు సిహెచ్.బాబూరావు తదితరులు (పాత చిత్రం)

ప్రజాశక్తి-విజయవాడ

గుణదల ఫ్లైవర్ రాజకీయ అజెండాగా మారిపోయింది. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు దీనిని ఓటు బ్యాంకు అంశంగా మార్చేశాయి. ప్రతి ఎన్నికల్లో దీనిని పూర్తి చేస్తామని చెప్పి ఓట్లు దండుకోవడం, తర్వాత పట్టించుకోకపోవడం రివాజుగా మారింది. గత పదేళ్లుగా ఇదే తంతుగా మారిపోయింది. 2014లో అధికారంలోకి వస్తే పూర్తి చేస్తామన్న తెలుగుదేశం పార్టీ మొండి చేయి చూపింది. ఆ తర్వాత 2019లో ఇదే అంశాన్ని ప్రధాన అజెండాగా లబ్ధిపొంది గెలిచిన వైసిపి కూడా దానిని పూర్తి చేయడంలో చతికిల పడింది. దీంతో నగర వాసులకు గుణదల ఫ్లైవర్ ఒక పగటి కలగానే మిగిలిపోయింది.

ఆరేళ్ల తర్వాత ప్రారంభమైన పూర్తయిన కనక దుర్గ, బెంజిసర్కిల్ ఫ్లైవర్లు

గుణదల ఫ్లైవర్‌కు ఉన్న చరిత్ర ఏ వంతెనకూ ఉండదేమో. ఏ ఫ్లైవర్‌కూ ఇన్నేళ్లు పట్టి ఉండవు. దీని తర్వాత మొదలు పెట్టిన కనకదుర్గ, బెంజిసర్కిల్ ఫ్లైవర్లు పూర్తయ్యాయి. వీటి కంటే పెద్ద పొడవైంది కూడా కాదు. 2015 నవంబరు 22న కనకదుర్గ ఫ్లైవర్ పనులు మొదలు ప్రారంభించారు. సెప్టెంబరు 2020న దానిని ప్రారంభించారు. దీని పొడవు 2.6 కిలో మీటర్లు. రూ.458 కోట్లతో చేపట్టిన ఈ ఆరు లేన్ల వంతెనను పూర్తి చేశారు. అలాగే 2016లో బెంజిసర్కిల్ మొదటి ఫ్లైవర్‌ను మొదలు పెట్టారు. సెప్టెంబరు 2020న ప్రారంభించారు. 2020లో బెంజిసర్కిల్ రెండో ఫ్లైవర్ పనులు ప్రారంభించి 2021 నవంబరులో పూర్తి చేశారు. కానీ గుణదల ఫ్లైవర్ పనులు మాత్రం అటకెక్కాయి. ఇప్పటికీ పున:ప్రారంభంకాలేదు. మరోవైపు 2024 ఎన్నికల నేపథ్యంలో ఇదే అంశం తాజాగా ఎన్నికల అజెండాగా మారనుందని పలువురు భావిస్తున్నారు.

గుణదల ఫ్లైవోవర్‌కు నాడు ధర్మాన చేతుల మీదుగా శంకుస్థాపన

15 ఏళ్ల క్రితం గుణదల ఫ్లైవోవర్ నిర్మించాలని నిర్ణయించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గుణదల నుంచి నున్న వరకు 1.2 కిలో మీటర్ల పొడవున ఫ్లైవర్‌ను నిర్మించాలని నిర్ణయించారు. 2009 ఫిబ్రవరి 19న దీనికి శంకుస్థాపన చేశారు. అదీ కూడా ప్రస్తుత వైసిపి మంత్రివర్గంలో రెవెన్యూ మంత్రిగా ఉన్న నాటి రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు చేతుల మీదుగా దీనికి శంకుస్థాపన జరగడం గమనార్హం. పైగా నాడు ఆయన కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రిగా కూడా ఉన్నారు. రూ.36 కోట్లతో పనులు మొదలు పెట్టారు. 2015 జనవరి నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. కానీ 2010లోనే పనులు నిలిచిపోయాయి. దీంతో కథ మొదటికి వచ్చింది.

మున్సిపల్ ఎన్నికల మ్యానిఫెస్టోలో

2021 మార్చిలో మరోదఫా ఈ వంతెన నిర్మాణాన్ని తెరపైకి తెచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వైసిపి, టిడిపిలు ఈ అంశాన్ని అజెండా మార్చాయి. విఎంసిలో వైసిపి పాలకపక్షంగా కొలువుదీరి మూడేళ్లయింది. కానీ గుణదల వంతెన మాత్రం మరుగున పడింది. భూసేకరణ, నష్టపరిహారం, బాధితులకు పునరావాసం తదితర అంశాలు నేటికీ ప్రశ్నార్థకంగానే మిగిలిపోయాయి.

వైసిపి, టిడిపి నిర్లక్ష్యంతో పెరిగిన అంచనా వ్యయం

వైసిపి, టిడిపి ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా దీని నిర్మాణ అంచనా వ్యయాలు కూడా భారీగా పెరిగాయి. నాడు కేవలం రూ.36 కోట్లతో పూర్తి కావాల్సిన పనులకు నేడు రూ.62 కోట్లు అవుతాయని తేల్చారు. మరోవైపు ఇప్పటి వరకు మూడు పర్యాయాలు అంచనా వ్యయాలను లెక్కలేశారు. తొలుత రూ.36 కోట్ల అంచనా వ్యయంతో పూర్తి చేయాలని నిర్ణయించారు. ఆ తర్వాత 2021లో రూ.52 కోట్లు అవుతుందని అంచనా వేశారు. తాజాగా ప్రస్తుత రేట్ల ప్రకారం రూ.62 కోట్లు అవుతుందని అంచనా వేసినట్లు సమాచారం. అయినా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చకపోవడం గమనార్హం. ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల సుమారు రూ.26 కోట్ల ప్రజాధనాన్ని అదనంగా వెచ్చించాల్సిన దుస్థితి నెలకొందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎన్నో పోరాటాలు

గుణదల ఫ్లైవోవర్‌ను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ పౌర సంక్షేమ సంఘం, ప్రజా సంఘాలు, సిపిఎం ఆధ్వర్యాన అనేక సార్లు ఎన్నో పోరాటాలు నిర్వహించారు. ప్రజల నుండి సంతకాలు సేకరించడం దగ్గర నుండి నిరాహార దీక్షలు చేపట్టడం వరకూ వివిధ రూపాల్లో నిరసనలు తెలిపారు. పౌర సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు నేతృత్వంలో అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం, ధర్నాలు, నిరసనలు చేపట్టడం, టిడిపి, వైసిపి ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపడం వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను భాగస్వాములను చేశారు. అయినా ఆయా ప్రభుత్వాల్లో స్పందన రాలేదు.

కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ అధికారులు, సిబ్బంది

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.రమేష్ బాబు అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి బి.రాజు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని బాపూజీ అన్నారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎగువ శ్రేణి సహాయకులు డి.కిశోర్ కుమార్, దిగువ శ్రేణి సహాయకులు ఆర్.రాణి, టైపిస్ట్ కుమారి లక్ష్మీ, తిరుపతమ్మ, ఆఫీస్ సబార్డినేట్ కె.తిరుపతిరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లో భాగంగా కొటికలపూడి, కేతనకొండ నందు గల 6 పోలింగ్ స్టేషన్లలో సౌకర్యాలను బుధవారం ఇబ్రహీంపట్నం ఎంపిడిఒ పరిశీలించారు. పోలింగ్ లోకంలోని లైట్లు, ఫ్యాన్స్, పవర్ సాకెట్లు, ర్యాంపులు, టేబుల్స్, కుర్చీ, బెంచులు, మరుగు దొడ్డు, మంచినీటి సౌకర్యం, అప్రోచ్ రోడ్డు, 100 మీటర్ల పరిధిలో పరిశుభ్రత, భద్రత గురించి సంధర్భించి సూచనలు చేశారు. స్కూలు సెలవుల కారణంగా తాళాలను పంచాయితీ కార్యదర్శులు, బిఎల్‌వోలు తీసుకున్నారు. ఎంపిడిఒ వెంట సెక్టర్ ఆఫీసర్, పి యస్, బి ఎల్ వో లు ఉన్నారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల కేంద్రంలో గల గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి పరీక్ష ఫలితాల్లో మరోసారి తన సత్తా చాటారు. పరమ రాంబాబు 585/600, కొండపల్లి ప్రసన్న 584/600 మార్కులు సాధించి మొత్తం మీద 98శాతం ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ కె కోటిరెడ్డి, ప్రిన్సిపాల్ మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఇంతటి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

హరనాథ్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - నందిగామ : విద్యారంగానికి, ఉపాధ్యాయ ఉద్యమానికి హరనాథ్ రెడ్డి చేసిన సేవలు మరవలేనివని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఆవుల సుందరయ్య పేర్కొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కీర్తి కేసులు పాల్వాయి హరనాథ్ రెడ్డి సంస్మరణ సభ బుధవారం నందిగామ పిన్నమనేని కోటేశ్వరరావు నగర్‌లో హరనాథ్ రెడ్డి స్వగృహంలో జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షులుగా యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బొద్దుకోలురమణయ్య అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోశాధికారి కె.సంజీవరెడ్డి, కంచికచర్ల, నందిగామ, చందర్లపాడు, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, మిత్రులు బంధువులు హాజరై హరినాథ రెడ్డి చిత్ర పఠానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. హరనాథ్ రెడ్డి విద్యారంగానికి, ఉపాధ్యాయ ఉద్యమానికి, అక్షర కష్ట కార్యక్రమానికి చేసిన సేవలు స్మరించుకున్నారు. జన విజ్ఞాన వేదికలో హరనాథ్ రెడ్డి నిర్వహించిన కార్యక్రమాలను కొనియాడారు. హరనాథ్ రెడ్డి తనకి చేతనైన సహాయాన్ని ప్రతి ఒక్కరికి అందించడం, ప్రాంతీయ కార్యాలయం నిర్మాణానికి కష్టి చేశారని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మహేశ్వర వెంకటేశ్వరరావు, గంగారావు, వెంకటాద్రి, శ్రీనివాసరావు, మారుతి రామారావు, స్వామి లక్ష్మీనారాయణ, అమర్ నాయక్, బత్తిన ఉన్న అరుణ కిషోర్, మద్దినేని నాగేశ్వరరావు, తదితర నాయకులు ఉపాధ్యాయులు, బంధుమిత్రులు పాల్గొని నివాళులు అర్పించారు.

మాట్లాడుతున్న సుందరయ్య

అభ్యర్థుల కుటుంబ సభ్యుల ప్రచారాలు

టిడిపి అభ్యర్థి శ్రీరాం భార్య ప్రచారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సతీమణి శ్రీరాం శ్రీదేవి అమ్మాజీ తెలిపారు. మంగళవారం రాత్రి పట్టణంలోని 29వ వార్డు అయ్యప్ప నగర్‌లో టిడిపి, జనసేన, బిజెపి మహిళా నాయకులుతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ టిడిపి సూపర్ సిక్స్ మేనిఫెస్టో పథకాలను ప్రజలకు వివరిస్తూ, ఎన్నికల్లో జగ్గయ్యపేట నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకి, విజయవాడ టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ చిన్నిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సామినేనిని గెలిపించండి

వైసిపి అభ్యర్థి కుటుంబం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్రంలో పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా మరొకసారి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని, నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సామినేని ఉదయభానును గెలిపించాలని విమలభాను ఫౌండేషన్ ఛైర్మన్ సామినేని విమలభాను అన్నారు. పట్టణంలో పలు వార్డుల్లో సిఎం అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ, సామినేని చేసిన అభివృద్ధిని తెలుపుతూ ఉదయభాను సతీమణి విమలభాను, వారి సోదరీమణులు జయశ్రీ, బేబీ, కుమార్తె పద్మ ప్రియాంక బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

వైసిపి పశ్చిమ అభ్యర్థి షేక్ ఆసిఫ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 45వ డివిజన్ కార్పొరేటర్, మైలవరపు మాధురి లావణ్య ఆధ్వర్యంలో పశ్చిమ వైసిపి అభ్యర్థి షేక్ ఆసిఫ్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు వాస్తవాలను గుర్తించి నిరంతరం ప్రజా శ్రేయస్సు, సంక్షేమం, అభివృద్ధి కోసం పాటు పడుతున్న వైసీపీకి ఓటు వేయాలని, స్థానికులమైన తనతోపాటు కేశినేని నానిని ఎమ్మెల్యే, ఎంపీలుగా గెలిపించాలని ఆసిఫ్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాపతి కోటిరెడ్డి, మైలవరపు దుర్గారావు, నాయకులుపాల్గొన్నారు.

నందిగామలో తంగిరాల సౌమ్య ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం 15వ వార్డులో ఎన్డీఏ కూటమి ఉమ్మడి నందిగామ అసెంబ్లీ అభ్యర్థి తంగిరాల సౌమ్య ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. స్థానిక నేతల సమక్షంలో సుమారు 30 కుటుంబాలకు పైగా వైసీపీ వీడి టిడిపి లో చేరారు..

3వ డివిజన్లో గద్దె అనురాధ ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ ఊర్మిళ నగర్‌లో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తాడి బాబూరావు, గుత్తికొండ కృష్ణమోహన్, గుండమాల రాజశేఖర్, బండి కోమలి, పూలదాసు మారుతీ మోహన్, జంగం సునీల్ రాజ్, ఈశ్వర్ పేరేపి, శ్రీను నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ అభ్యర్థి గెలుపుకోసం

- మహిళా దళం ప్రచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ప్రజా గొంతుక విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావును గెలిపించాలని మహిళా సమాఖ్య నాయకురాలు పంచదార్ల దుర్గాంబ అన్నారు. బుధవారం విజయవాడ 43,56 డివిజనులో జి.కోటేశ్వరరావు గెలుపు కోసం మహిళా దళం ప్రచారం చేసింది. అందరిని కదలిస్తూ.. కలిసి ముచ్చటిస్తూ కంకికొడవలి గుర్తు పై ఓటు వేసి జీ.కోటేశ్వరరావును గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటే ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వాలను నిలదీస్తారని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వారిని గెలిపించాలన్నారు. బీజేపీ, వైసీపీ, టీడీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావును గెలిపించాలని కోరారు. ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతూ, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న మోడీకి పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదన్నారు. భారీ మెజారిటీతో జీ.కోటేశ్వరరావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నగర నాయకులు ఓ.రాణి, తమ్మిన దుర్గ, డి. సీతారామమ్మ, దీరమణమ్మ, మూలి ఇందిర, ఎన్. భాగ్యలక్ష్మి, చింతాడ పార్వతి, అండిమాని నాగమణి, కొట్టు విజయ లక్ష్మి ఏ. తావుడమ్మ, వెలంగాని రాణి, అనసూయ, సావిత్రి, భువన సుందరి తదితరులు పాల్గొన్నారు.

సామినేని ఉదయభాను కుటుంబం ప్రచారం

ప్రచారంలో పాల్గొన్న సిపిఐ అభ్యర్థి

పలువురు నామినేషన్లు దాఖలు

నేటి నామినేషన్ జయప్రదం చేయండి

టిడిపి అభ్యర్థి శ్రీరాం తాతయ్య

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎన్డీఏ కూటమి బలపరిచిన జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా గురువారం నామినేషన్ వేయనున్నట్లు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురాం, విజయవాడ టిడిపి పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ చిన్ని పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు నియోజకవర్గంలో ప్రజలందరూ పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీరాం తాతయ్య కోరారు. ఉదయం 8:00 గంటలకు తన ఇంటి వద్ద గల వినాయకుడి గుడి నుండి ర్యాలీ ప్రారంభమవు తుందన్నారు.

మైలవరంలో ఐదు నామినేషన్లు

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బుధవారం ఐదుగురు తమ నామినేషన్లను అందజేసినట్లు మైలవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ తెలిపారు. టిడిపి తరపున వసంత కృష్ణ ప్రసాద్, ఇబ్రహీంపట్నంకి చెందిన ముప్పసాని భూలక్ష్మి, భారత చైతన్య యువజన పార్టీ, పులిపాక ప్రకాష్ బాబు, ప్రతి సాయి దాసరధి, భూక్య కోటేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థులుగా తమ నామినేషన్‌లు అందజేసినట్లు సంపత్‌కుమార్ తెలిపారు.

నాలుగు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గం బుధవారం నాలుగు నామినేషన్లు దాఖలయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అర్.వెంకటేశ్వర్లు తెలిపారు.

తిరువూరు : తిరువూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీ చేసేందుకు 9 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాధవి తెలిపారు.

పశ్చిమలో 11 నామినేషన్లు

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గం నుండి శాసనసభ్యత్వానికి 11 మంది అభ్యర్థులు బుధవారం తమ నామినేషన్లు దాఖలు చేశారు. బిజెపి అభ్యర్థి సత్యనారాయణ చౌదరి ఎలమంచిలి తరపున కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, అద్దూరి శ్రీరామ్, వైసిపి అభ్యర్థి ఆసిఫ్ షేక్ తరపున పి.శ్రీనివాసరావు, ఇండియా యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ అభ్యర్థిగా షేక్ కాసావలి, సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా నాగండ్ల దేవా సహాయం, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా పోతిన రామారావు, స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్ పార్టీ అభ్యర్థిగా కొనకి వెంకటేశ్వరరావు, నామినేషన్లు దాఖలు చేశారు.

నందిగామ వైసిపి అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి - నందిగామ : 2024 ఎన్నికల తర్వాత నందిగామ టిడిపి కార్యాలయానికి తాళాలు వేసుకోవడమేనని విజయవాడ ఎంపి కేశినేని నాని పేర్కొన్నారు. నందిగామలో వైసిపి అభ్యర్థి మొండితోక జగన్ మోహన్‌రావు బుధవారం నామినేషన్ వేశారు. నందిగామ గాంధీ సెంటర్‌లో జరిగిన సభలో విజయవాడ ఎంపి కేశినేని నాని మాట్లాడుతూ 2024 ఎన్నికలలో వైసిపి విజయం ఖాయమని చెప్పారు. నందిగామలో 30 వేల మెజారిటీతో మరోసారి వైసిపి అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు విజయం సాధించాలని ఆకాంక్షించారు. జగన్ మోహన్ రావు మాట్లాడుతూ నందిగామ పేరు నిలబెడతానని మాట ఇచ్చానని, నందిగామ ప్రజలు తల ఎత్తుకొని... గర్వంగా చెప్పుకునేలా.... పనిచేశానని అన్నారు.

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న జగ్గయ్యపేట వైసిపి అభ్యర్థి సామినేని ఉదయభాను

కాంగ్రెస్ అభ్యర్థి తాంతియా కుమారి నామినేషన్

ప్రజాశక్తి - తిరువూరు : ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ తిరువూరు నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా లాం తాంతియా కుమారి బుధవారం సిపిఎం, సిపిఐ నాయకులు కార్యకర్తలు, కాంగ్రె స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల నడుమ నామినేషన్ వేశారు. స్థానిక జైభావి సెంటర్‌లోని రాజీవ భవన్ నుండి ర్యాలీని మాజీ సర్పంచ్ ఉయ్యూరు అనసూయ మూడు పార్టీల జెండాలను ఊపి ప్రారంభించగా మెయిన్ రోడ్డు మీదగా ఆర్‌డిఒ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కొమ్ము నాగేశ్వరరెడ్డి, గుళ్లపల్లి వెంకటరత్నం, ఎస్వీ భద్రం, సాంబారు వెంకటే శ్వర్లు, ఆకుల రవి, నందిగామ జనార్ధనాచారి, సిపిఐ నాయకులు నాగుల్ మీరా, ఏం.ఉదయ్, ఎస్. కె.సుభాని, సి హెచ్.వెంకటేశ్వరరావు, ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నామినేషన్‌కు వెళ్తున్న వైసిపి అభ్యర్థి జగన్మోహన్‌రావు

నామినేషన్ అందిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తాంతియా కుమారి

ఎఒఐలో వినూత్న మత్తు విధానంతో శస్త్ర చికిత్స

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నగరంలోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఏవోఐ)లో రొమ్ము క్యాన్సర్‌లో అత్యాధునిక చికిత్సను అందించినట్లు ఆసుపత్రి సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ కళ్యాణ్ పోలవరపు తెలిపారు. నగరంలోని హోస్పటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినూత్నమైన అనస్థీషియా (మత్తు) పద్ధతిని ఉపయోగించి రొమ్ము క్యాన్సర్ ఉన్న ముగ్గురు హైరిస్క్ రోగులకు విజయవంతంగా చికిత్స అందించినట్లు తెలిపారు. యాక్సిలరీ డిసెక్షన్ మాడిఫైడ్ అనేది రొమ్ము క్యాన్సర్ చికిత్స కోసం ఒక ప్రామాణిక శస్త్ర చికిత్సా విధానమన్నారు. ఈ విధానం ద్వారా జనరల్ అనస్థీషియా కింద సాదారణంగా ఈశస్త్ర చికిత్సను ఉపయోగించి చేస్తారని తెలిపారు. పారా వెర్టె బ్రల్ బ్లాక్‌తో పాటు పెక్టోరల్ నెర్వ్ బ్లాక్‌ను ప్రాథమిక మత్తు టెక్నిక్‌గా ఉపయోగించడం ద్వారా మార్గదర్శక విధానాన్ని పరిచయం చేయనున్నట్లు తెలిపారు.

నామినేషన్‌కు మద్దతుగా వెళ్లిన కార్యకర్తలు

ప్రజాశక్తి - వత్సవాయి : రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట స్థానిక శాసనసభ్యులు, సామినేని ఉదయభాను బుధవారం సాయంత్రం నామినేషన్ వేయడానికి మద్దతుగా వత్సవాయి మండలం నుండి వైసిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, మహిళలు భారీగా తరలి వెళ్లారు. ఆటోలో, ట్రాక్టర్లు, మోటార్ సైకిళ్ల కార్లతో, పార్టీ జెండాలు కట్టుకొని, డీజేలు పెట్టుకొని, కార్యకర్తలు తరలి వెళ్లారు.

మండలి ప్రచారం

ప్రజాశక్తి - కోడూరు : అవనిగడ్డ నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని మండలి బుద్ధ ప్రసాద్ కోడలు మండలి సుప్రియ అన్నారు. బుధవారం కోడూరు శివారు దింటిమెరక గ్రామంలో ఎన్డీయే కూటమి తరపున విస్తత ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచారు. ప్రతి ఒక్కరూ కూడా ఎన్డీయే అభ్యర్థుల ఓటు గుర్తు అయిన గాజు గ్లాసుపై తమ రెండు ఓట్లను వేసి, మండలి బుద్ధప్రసాద్‌ని, వల్లభనేని బాలశౌరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఉషా రామా కాలేజీకి అవార్డు

ఉంగుటూరు : మండలంలోని తేలప్రోలు ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవి కె ఎస్ వి ప్రసాద్, సి ఎస్ ఇ విభాగాధిపతి డాక్టర్ కె.పి.ఎస్.వి సత్య శ్రీలకు అవార్డు రావడం అభినందనీయం అని కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం అన్నారు. బుధవారం రామబ్రహ్మం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ ఆదివారం విశాఖపట్నంలోని ఆంధ్రాయూనివర్సిటీలో డాక్టర్ వైవిఎస్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఎఐసిటిఇ చీఫ్ కో- ఆర్డినేట్ ఆఫీసర్ డాక్టర్ బుద్దా చంద్రశేఖర్, ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రసాద్ రెడ్డి, నానో టెక్నాలజిస్ట్ డాక్టర్ రామేశ్వరరావు, సిస్కో హెల్త్ కేర్ ప్రైవేటు లిమిటెడ్ క్రిష్ణ ప్రసాద్ సిఇఓ ప్రణ్యూర్ డాక్టర్ విశ్వనాథ్ తదితరుల చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకోవడం తమకు తమ కళాశాలకు గర్వకారణమని అన్నారు. అనంతరం ప్రసాద్, సత్యశ్రీ లను కళాశాల చైర్మన్, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

వికలాంగ విద్యార్థుల ఉపకరణాలకు పరీక్షలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఒకటి నుండి 12వ తరగతి చదివే దివ్యాంగ బాలబాలికలకు ఉచిత ఉపకరణాల నిమిత్తం నిర్ధారణ శిబిరం మెడికల్ అసెస్మెంట్ క్యాంపు నిర్వహించినట్లు సమగ్ర శిక్ష కృష్ణాజిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.రాములు నాయక్ తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో ఐదు ప్రాంతాలలో మెడికల్ అసెస్మెంట్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈనెల 24 నుండి 29 వరకు జరగనున్న ఈ మెడికల్ క్యాంపులో భాగంగా మొదటి రోజు మచిలీపట్నంలో కష్ణవేణి ఐ.టి.ఐ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మచిలీపట్నం, పెడన, గూడూరు ,బంటుమిల్లి మరియు కత్తివెన్ను మండలాల నుండి పాఠశాలల్లో కళాశాలలో ఒకటి నుండి 12వ తరగతి చదువుతున్న దాదాపు 121 మంది వికలాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్న ఈ క్యాంపులో డాక్టర్లు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారికి సరిపడా ఉచిత

మాట్లాడుతున్న కె.రాములు

ఉపకారణాలను నివేదించారు. ఈ శిబిరంలో డాక్టర్ టి.సి.హెచ్.వి. వీరేంద్రనాథ్,డాక్టర్ బి.శిరీష, డాక్టర్ పి.దివ్య,డాక్టర్ జి.అఖిలాండేశ్వరిలు, సమగ్ర శిక్ష కష్ణా జిల్లా సెక్టోరల్ అధికారులు కె .ఏడుకొండలు,ఎస్.రాంబాబు, జి.సీతామహాలక్ష్మి, ఫిజియోథెరపిస్టులు, ఐ.ఈ.ఆర్పిలు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

హత్యాయత్నం చేసిన వ్యక్తికి జైలు

ప్రజాశక్తి - విజయవాడ :

నిందితుడైన విజయవాడ చుట్టుగుంటకు చెందిన షేక్ అబ్దుల్లా పై నేరం ఋజువైనందున గురువారం మహిళా సెషన్స్ కోర్ట్ కం ఐదవ అదనపు జిల్లా, సెషన్స్ కోర్ట్ జడ్జి ఐ. శైలజా దేవి నిందితుడికి ఏడు సంవత్సరాలు కఠినకారాగార జైలు శిక్ష రూ. 1,500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. విజయవాడ చుట్టుగుంటకు చెందిన ఫిర్యాది చెల్లికి 16 సంవత్సరాల క్రితం ముద్దాయితో వివాహం జరిగింది. వారికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. కొన్నిరోజులుగా వారు కూడా ఫిర్యాది ఇంటిపక్కనే ఉన్న ఒక పోర్షన్ అద్దెకు తీసుకుని జీవిస్తున్నారు. ముద్దాయి అయిన షేక్ అబ్దుల్లా తాగుడుకు భానిసై కొంతకాలంగా భార్యపై అనుమానంతో తరచూ గొడవపడి కొడుతుంటాడు. 2022 జులై 12న తేదిన మధ్యాహ్నం సమయంలో ఇంటికి వస్తున్న ఫిర్యాది చెల్లితో ఆమె భర్త గొడవపడి తనతో తెచ్చుకున్న చాకుతో పొట్టలో పొడిచి, మరల చాతిలో పొడవడానికి ప్రయత్నించడంతో కేకలు వేయగా భర్త పారిపోయాడు. స్థానికుల సమాచారంతో బాధితురాలిని ఫిర్యాది ఆస్పత్రికి తరలించింది. తన చెల్లిని హత్య చేసేందుకు ప్రయత్నించిన అబ్దుల్లాపై సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు బుధవారం తీర్పు నిచ్చారు.

కాంగ్రెస్ అభ్యర్థి అందే శ్రీరామ్ మూర్తి నామినేషన్

ప్రజాశక్తి - అవనిగడ్డ : ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి అందే శ్రీరామ్ మూర్తి ఉత్సాహభరితంగా నామినేషన్ వేశారు. బుధవారం ఆయన స్వగ్రామమైన వేకనూరు గ్రామం నుండి వందలాదిమంది కాంగ్రెస్ వామపక్ష కార్యకర్తలతో డప్పు వాయిద్యాలతో బాణసంచా పేల్చి సందడి చేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి బాలసుబ్రమణ్యానికి నామినేషన్ అందజేశారు. ఆయన ఒక సెట్టు నామినేషన్ పత్రాలను అందజేయగా అందే శ్రీ వాణి మరో సెట్టు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు యద్దనపూడి మధు, బండి ఆదిశేషు, వాలా బత్తిన మోహన్ రావు, వాక రామచంద్రరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు దిడ్ల వీర రాఘవులు నియోజకవర్గ స్పీక్ పర్సన్ మద్దాల కోటేశ్వరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా రమేష్ బాబు నామినేషన్

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ వైసిపి అసెంబ్లీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు బుధవారం నాయకులు కార్య కర్తలతో తరలివచ్చి నామినేషన్ వేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి తరలివచ్చిన వైసిపి శ్రేణులతో అవనిగడ్డలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రచార రథంపై వైసిపి పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర రావు తో కలిసి ప్రజలకు అభివాదం చేసుకుంటూ నామినేషన్ కేంద్రానికి తరలివచ్చారు. అనంతరం ఆయన సతీమణి కెప్టెన్ లక్ష్మితో కలిసి తహశీల్దార్ కార్యాలయంలో అధికారి బాలసుబ్రమణ్యంకు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించగా ఆయన తనయుడు సింహాద్రి వికాస్ కూడా నామినేషన్ అందజేశారు.

సింహాద్రి రమేష్ బాబు ర్యాలీలో అపశతి - మండలి పరామర్శ

నామినేషన్ వేసేందుకు ర్యాలీగా బయలుదేరిన రమేష్ బాబు కోసం ర్యాలీలో వినియోగించిన బాణసంచా నిప్పురవ్వలు ఎగిసిపడి ఓ ఇల్లు దగ్ధమైంది. అగ్ని ప్రమాదానికి దగ్ధమైన గృహం టిడిపికి చెందిన యాసం వెంకటేశ్వరరావుది కావడంతో ఆ కుటుంబానికి చెందినవారు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. బాధితులను మండలి బుద్ధ ప్రసాద్ పరామర్శించారు. సంఘటన చోటు చేసుకోగా ఆయన వారి వద్దకు వెళ్లి సంఘటన పూర్వపరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని బుద్ధ ప్రసాద్ హామీ ఇచ్చారు. బాధితులను పరామర్శించిన వారిలో జనసేన నాయకులు మట్టి వెంకటేశ్వరరావు, గుడివాడ శేషుబాబు, టిడిపి నాయకులు యాసం చిట్టిబాబు, కొల్లూరి వెంకటేశ్వరరావు బడే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

ఆరు నామినేషన్లు

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకే రోజు ఆరుగురు నామినేషన్లు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాలసుబ్రమణ్యం తెలిపారు. వైసిపి నుండి సింహాద్రి రమేష్ బాబు రెండు సెట్లు నామినేషన్ వేయగా ఆయనకు డమ్మీగా ఆయన తనయుడు సింహాద్రి వికాస్ బాబు నామినేషన్ వేశారు. కాంగ్రెస్‌కి చెందిన అందే శ్రీరామ్ మూర్తి రెండు సెట్లు నామినేషన్లు వేయగా ఆయనకు డమ్మీగా అందే శ్రీవాణి నామినేషన్ వేశారు. జై భీమ్ భారత్ పార్టీ తరపున సముద్రాల అంబేద్కర్ నామినేషన్ వేశారు. మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు మండలి వెంకట్రాం కూడా నామినేషన్ వేశారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థికి సన్మానం

ప్రజాశక్తి - చల్లపల్లి : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో ప్రథమ స్థాయిలో నిలిచిన వక్కలగడ్డ గ్రామానికి చెందిన కె.భవజ్ఞ సాయిని పిఎసిఎస్ అధ్యక్ష కార్యదర్శులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, పుట్టి వెంకటేష్ బాబు, సొసైటీ సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. మన గ్రామానికి చెందిన భవజ్ఞ సాయి 597 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలవటంతోపాటు రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకును సాధించడం సంతోషదాయకమని పలువురు ప్రశంసించారు. ఉత్తమ ఫలితం సాధించినందుకు విద్యార్థిని భవజ్ఞ సాయిని దుశ్శాలువాలతో సత్కరించారు.

విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

పని ప్రాంతాల్లోనే ఉపాధ్యాయులకు ఎన్నికల విధులు కేటాయించాలి

ప్రజాశక్తి-నందిగామ : మహిళా ఉపాధ్యాయులను వారు పని చేసే నియోజకవర్గాలలోనే ఎన్నికల విధులలో నియమించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ ఎస్.ఢిల్లీరావుకు ఎన్టీఆర్ జిల్లా పిఆర్‌టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ నవాబ్ జానీ, కోసూరి రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావును కలిసి వివిధ ఉపాధ్యాయ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో... దీర్ఘకాలికంగా సెలవులు ఉన్న ఉపాధ్యాయులకు ఇప్పటికే కేటాయించిన డ్యూటీల విషయంలో పునఃపరిశీలించాలని కోరారు. 58 సంవత్సరాలు పైబడిన ఉపాధ్యాయులకు ఇప్పటికే డ్యూటీ కేటాయించారని ఈ విషయమై మినహాయింపు ఇవ్వాలనే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. మహిళా ఉపాధ్యాయులకు వారు పనిచేసే అదే నియోజకవర్గంలో డ్యూటీ కేటాయించే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆమోదం తెలిపినట్లు తెలిపారు. జిల్లాలోని ఉద్యోగులంతా నూరు శాతం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే విధంగా అన్ని నియోజకవర్గాలలో తగు సౌకర్యాలతో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. జిల్లాలో గుర్తింపు పొందిన అన్ని ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలతో జిల్లా కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా కోరగా తగు సమయంలో అనగా ఎన్నికల అనంతరం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్టు పిఆర్‌టియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ నవాబ్ జానీ కోసూరి రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బలుసుపాటి మల్లికార్జునరావు, కొనకల్ల రమేష్ బాబు, పుండరీకాక్షులు, జాన్ సునంద్‌లు పాల్గొన్నారు.

ముస్లిం సమాధులను తవ్వించిన ఎన్‌టిటిపిఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డిఎవి స్కూల్ పక్కన ఉన్న ముస్లిం సమాధుల ప్రదేశాన్ని బుధవారం వక్ఫ్ బోర్డ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ నూర్ పరిశీలించారు. డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ ముస్లిం సమాధులను తవ్వినట్టుగా వచ్చిన సమాచారం మేరకు స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ ప్రదేశం వక్ఫ్ బోర్డుకు సంబంధించినదని, ఇందులో ఎన్‌టిటిపిఎస్ నేలను చదును చేసిందని తెలిపారు. ఎన్‌టిటిపిఎస్ అక్రమంగా ముస్లిం సమాధులను చదును చేయడంపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి చర్యలు తీసుకుంటామని నూర్ తెలిపారు. కొండపల్లి పట్టణంలోని సర్వే నంబర్ 459/4లో 4.70 ఎకరాల ముస్లిం సమాధులను ముస్లిం మనోభావాలు దెబ్బతీసేలా ఎన్‌టిటిపిఎస్ యాజమాన్యం జేసీబీతో తవ్వి ప్లాట్‌గా చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. 475 సర్వే నెంబర్లు మసీదును తొలగించి కబ్జా చేసింది ఎన్టీటీపీఎస్ యాజమాన్యమే అన్నారు.

ముగిసిన అమ్మవారి జాతర మహోత్సవాలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో సత్యమ్మ అమ్మవారి ఆలయ జాతర మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఐదో రోజు బుధవారం ముగింపు సందర్భంగా ఆలయ ఇఒ పామర్తి సీతారామయ్య పర్యవేక్షణలో ఆలయ వేద పండితులు నందిగామ సుబ్బారావు శర్మ దుర్భాకుల రఘునాథ అవధాని ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చార నడుమ శ్రీ సత్యమమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించారు.

నామినేషన్‌కు ర్యాలీగా తరలిన వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి - కంచికచర్ల : నందిగామలో వైసిపి అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు నామినేషన్ కార్యక్రమానికి కంచికచర్ల మండలం నుండి నాయకులు, కార్యకర్తలు బుధవారం భారీగా తరలివెళ్లారు. కంచికచర్ల, పరిటాల గొట్టుముక్కల, మోగులూరు, కునికినపాడు, చెవిటికల్లు, గని ఆత్కూరు, కొత్తపేట, పేరకలపాడు, కీసర, పెండ్యాల తదితర గ్రామాల నుండి పార్టీ జెండాలు పట్టుకొని బైక్‌లు, ఆటోలు, కార్లలో ర్యాలీగా కంచికచర్లకు చేరుకున్నారు. స్థానిక నెహ్రూ సెంటర్లో పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు.

కొల్లు రవీంద్ర, వల్లభనేని బాలశౌరి నామినేషన్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : అవినీతిపై అలుపెరగని పోరాటం చేస్తూ మరొక 20 రోజుల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని కూటమి మచిలీపట్నం పార్లమెంట్, శాసన సభ అభ్యర్థులు కొల్లు రవీంద్ర" వల్లభనేని బాలశౌరిలు తెలిపారు. బుధవారం ఎంపి అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థిగా కొల్లు రవీంద్రలు నామినేషన్ దాఖలు చేశారు. తొలుత సుల్తానగరం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు బయలుదేరారు. 5 కిలో మీటర్ల మేర జననీరాజనాల మధ్య 6 గంటల సమయం పాటు నామినేషన్ ర్యాలీ దిగ్విజయంగా ముందుకు సాగింది. కూటమి అభ్యర్థుల విజయాన్ని బలపరుస్తూ పాల్గొన్న అశేష జనవాహినికి అభివాదం చేస్తూ నామినేషన్ ర్యాలీ కొనసాగింది. అనంతరం కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఈ రోజు మచిలీపట్నంలో జన ప్రభంజనం చూస్తుంటే ఏపీలో కూటమికి 160 సీట్లు రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది కూటమి ప్రభుత్వమేనని ప్రభుత్వం రాగానే ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి వైపు నడిపించేందుకు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పాటుపడతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, జనసేన ఇంచార్జ్ బండి రామకష్ణ, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేద వ్యాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి.బాబా ప్రసాద్ కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీగా నామినేషన్‌కు వెళ్తున్న అభ్యర్థులు

ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ : సమరం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమవుతుందని రెడ్‌క్రాస్ సోసైటీ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ డాక్టర్ జీ.సమరం అన్నారు. రెడ్‌క్రాస్ సోసైటీ, కెబిఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఓటు అవగాహనా ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ సమరం మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన దేశం భారతదేశమన్నారు. 144 కోట్ల జనాభా కలిగిన దేశంలో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రక్రియను నిర్వహించి ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాన్ని ఎన్నుకోవటం ఈ దేశం గొప్పతనమన్నారు. అటువంటి భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు పునాది వంటిందని చెప్పారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవటం ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందన్నరు. జిల్లా యువజన సర్వీసుల శాఖ జిల్లా అధికారి, స్వీప్ నోడల్ ఆఫీసర్ యు.శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో నిర్లిప్తతను తొలగించి ఓటింగ్ శాతాన్ని పెంచడంలో విస్తత ప్రజా భాగస్వామ్యం అవసరమన్నారు. ఓటరుకు సమస్త సమాచారంతో క్యూఆర్ కోడ్ ఓటర్ ఇన్ఫరేషన్ స్లిప్ (వీఐఎస్) అందిస్తున్నట్లు తెలిపారు. తొలుత ర్యాలీని కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఎల్ఎన్.రెడ్డి, నగరపాలక సంస్థఅడిషనల్ కమిషనర్ కీర్తి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవోలు డీ.పవన్‌కుమార్, ఎన్.సాంబశివరావు, కల్మబేగం తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న సొసైటీ సభ్యులు, తదితరులు

నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించండి

విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శ్రీనివాస్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : నిరంతరం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా, జగ్గయ్యపేట నియోజకవర్గం అభివృద్ధి అంటే ఉదయభాను, ఉదయభాను అంటే అభివృద్ధి అని విజయవాడ పార్లమెంటు సభ్యుడు, పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి కేశినేని నాని అన్నారు. పట్టణంలోని బుధవారం ఉదయం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా సామినేని ఉదయభాను నామినేషన్ వేశారు. సాయంత్రం కేశినేని నానితో కలిసి పట్టణంలో నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజానీకంతో భారి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత మున్సిపల్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా విజయవాడ ఎంపీ కేసునేని నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం జగ్గయ్యపేట ఎలా ఉంది 2014బి 2019 సంవత్సరంలో జగ్గయ్యపేట ప్రాంతం మరీ వెనకబడి ఉందని, 2019 నుండి 2024 మధ్యకాలంలో జగ్గయ్యపేట పట్టణం విజయవాడ నగరాన్ని తలపిస్తుందని దీని గల కారణం అభివద్ధి ప్రదాత సామినేని ఉదయభాను ఆన్నారు. ఉదయభాను ఎమ్మెల్యేగా నేను ఎంపీగా ఉన్న సమయంలో సైతం ప్రభుత్వ నుండి అనేక అభివద్ధి అవుతున్నప్పటికీ తన వద్దకు వచ్చి తన సహకారం కూడా కావాలని కోరిన వ్యక్తి ఉదయభాను అన్నారు. చిల్లకల్లు నుండి జగ్గయ్యపేట రోడ్డు 14 కోట్లతో అభివద్ధి చేశారని, జగ్గయ్యపేటకు రైల్వే లైన్ నిర్మాణానికి అనేకసార్లు ఢిల్లీ వెళ్లి 1450 కోట్ల రూపాయలతో రైల్వే లైన్ కొరకు కృషి చేసిన వ్యక్తి ఉదయభాను అన్నారు. ఉదయభాను మాట్లాడుతూ 40 సంవత్సరాలు ఇండస్ట్రీ అని చెప్తూనే చంద్రబాబు నాయుడు అందరిని కలుపుకొని వస్తున్నారని అన్నారు. నియోజకవర్గాన్ని 2,700 కోట్లు రూపాయలతో అభివద్ధి చేసినట్లు తెలిపారు. తమను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు, రాష్ట్ర మహిళా సంఘం మాజీ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ, కేడిసిసి మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ చైర్మన్ ఇంటూరి చిన్న, నెడ్ క్యాబ్ చైర్మన్ వేల్పుల రవికుమార్, అడపా శేషు, నియోజకవర్గ పరిశీలకుల హనుమంతయ్య తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులందరూ విధిగా పోస్టల్ బ్యాలెట్‌ని వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని ఫారం 12ని జమ చేయడానికి 26 ఏప్రిల్ 2024 ఆఖరి రోజు కాబట్టి, ఎన్నికల విధులకు నిర్దేశింపబడిన సిబ్బంది అందరూ సంబంధిత రిటర్నింగ్ అధికారులకు జమ చేయాలని రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా జేఏసీ చైర్మన్ ఏపీ ఎన్జీవోస్ జిల్లా సంఘ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ తెలిపారు. ఉద్యోగులందరూ ఏ నియోజకవర్గంలో ఓటు ఉన్న సంబంధిత పనిచేస్తున్న నియోజకవర్గ ఫెసిలిటేషన్ సెంటర్లోనే ఓటు వేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్లు వేయడానికి వీలుగా ఏర్పాటు చేస్తున్న ఫెసిలిటేషన్ సెంటర్లు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గం ఆర్వో కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. మే 5న జరిగే పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమంలో ఉద్యోగుల హాజరవ్వటానికి వీలుగా స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. ఫారం 12ను జమ చేయడానికి ఎటువంటి సాంకేతిక మరే ఇతర ఇబ్బందులు ఉన్నా ఎన్జీవో సంఘ కార్యాలయాన్ని సంప్రదించాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

జగన్ మరోసారి సిఎం కావటం తథ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో మరోసారి ముఖ్యమంత్రి కావటం తథ్యమని వైసిపి ఎన్టీఆర్ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ అయోధ్యరామిరెడ్డి అన్నారు. వైసిపి పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో స్థానిక అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఆసిఫ్‌తో అయోధ్యరామిరెడ్డి సమావేశమయ్యారు. ఎన్నికల ప్రచార సరళిపై చర్చించారు. మరింత విస్తృతంగా ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని యావత్ ప్రజానీకం జగన్‌మోహన్ రెడ్డికి జైజైలు పలుకుతున్నారన్నారు. బస్సుయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి దాదాపుగా ప్రతి నియోజకవర్గానికి వెళ్లి స్థానిక ప్రజలను కలుసుకున్నారన్నారు. వైసిపి శ్రేణులు మరింతగా ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరిని కలిసి అఖండమైన మెజార్టీని పార్టీకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, రాష్ట్ర మైనారిటీ సీనియర్ నాయకులు షేక్ బాజీ షాహిద్, మజ్జి శ్రీనివాసరావు, దేవి రెడ్డి ఆంజనేయ రెడ్డి, వైసిపి కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

నీటి సరఫరాకు చర్యలు

ప్రజాశక్తి- నందిగామ : మంచినీటి సరఫరాకు అంత రాయం కలుగ కుండా తగు చర్యలు తీసుకు న్నట్లు మున్సిపల్ ఏఈ ఫణి శ్రీనివాస రావు పేర్కొ న్నారు. కమిషనర్ హేమమాలిని ఆదేశాల మేరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్-2024లో భాగంగా నందిగామ పురపాలక సంఘంలో వేసవి నీటి ఎద్దడి దృష్ట్యా మంచినీటి కొరత నివారించేందుకు కొత్త మున్నేరు స్కీమ్, కీసర స్కీమ్‌లో అదనపు బోర్లు ఏర్పాటు చేశామన్నారు. రూరల్ వాటర్ సప్లై అధికారుల అనుమతితో సరిపడా మంచినీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యక్తిగత ప్రైవేటు వాటర్ టాంకర్ల ద్వారా నామమాత్రపు రుసుముతో 3 ప్రత్యేక టాంకర్ ఫిల్లింగ్ పాయింట్లను కీసర మెయిన్ రోడ్డు వద్ద, ముక్కపాటి కాలనీ ఫైర్ స్టేషన్ వద్ద, రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీటి సరఫరాకు సంబందించి ఫిర్యాదులకు 9493814856, అతత్యవసరాలకు 9912282157 సంప్రదించాలని సూచించారు.

పంచాయతీ రాజ్ దినోత్సవం

ప్రజాశక్తి - చల్లపల్లి : స్థానిక పంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి , కార్యదర్శి పివి మాధవేంద్రరావు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అనిత, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

భీమా జ్యూయలర్స్‌లో ప్రత్యేక కలెక్షన్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వివాహ శుభ కార్యాలు సందర్భంగా భీమా జ్యూయలర్స్ నందు ప్రత్యేకంగా వజ్రాభరణాల కలెక్షన్స్‌ను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కె. రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విలాసవంతమైన వస్తువుగా పరిగణించ బడుతున్న వజ్రాలను బీమా జ్యూవెలర్స్ ఇపుడు రు. లక్ష వరకు ధరకు వజ్రాభరణాలను అందిస్తున్నామని తెలిపారు. వజ్రాలు అంటే అమితంగా ఇష్టపడే వారి కోసం ప్రత్యేకంగా కలెక్షన్స్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. లగ్జరీని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నదే బీమా జ్యూయలర్స్ ప్రదాన ఉద్దేశమని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని ఆఫర్లను అందించనున్నామని తెలిపారు.

మార్కెట్లోకి సోనీ బ్రావియా హోమ్ థియేటర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఎలక్ట్రానిక్స్ విభాగంలో అగ్రభాగాన ఉన్న సోనీ నుండి సరికొత్తగా బ్రావియా థియేటర్ క్వాడ్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ రీజనల్ ప్రతినిధి కె.కుమార్ తెలిపారు. నగరంలోని సోనీ షోరూమ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. సోనీ ఇండియా ఆధ్వర్యంలో సరికొత్త ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు ముఖ్యంగా వీక్షకులు వారికి ఇష్టమైన చలనచిత్రాలు, టీవీ కార్యక్రమాలను చూసేందుకు అనువుగా ఉండేందుకు సరికొత్తగా హోమ్ థియేటర్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు సొగసైన డిజైన్‌తో అత్యాధునిక సాంకేతికతను మిళితం చేసి రూపొందించారన్నారు. 360 స్పెషియల్ సౌండ్ మ్యాపింగ్, సౌండ్ ఫీల్డ్ ఆప్టిమైజేషన్, ఐమ్యాక్స్ ఎన్.హాన్స్‌డ్, డాల్బీ అట్మాస్ వంటి ఎన్నో ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. సోనీ షోరూమ్‌లతో పాటు అన్ని ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌లలో లభ్యమవుతుందని తెలిపారు.

చదువుతోపాటు ఆటలకు ప్రాధాన్యతివ్వాలి

- ఆదాయ పన్ను అడిషనల్ డైరెక్టర్ వినోథ్ కన్నన్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : చదువుతోపాటు పాటలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇన్కమ్ టాక్స్ అడిషనల్ డైరెక్టర్ వినోథ్ కన్నన్ (ఐఆర్ఎస్) తెలిపారు. నగరంలోని మొగల్రాజపురం లో గ్లోబల్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం ఆడటం వలన జ్ఞాపకశక్తి మెరుగు అవుతుందన్నారు. గౌరవ అతిథిగా హాజరైన మోడల్ డైరీ డైరెక్టర్(ఫైనాన్స్) పి.ఐశ్వర్య, గ్లోబల్ చెస్ అకాడమీ ప్రధాన కార్యదర్శి ఎస్ కే.ఖాసిం మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా చెస్ సమ్మర్ కోచింగ్ కాంప్స్ నిర్వహిస్తూ ఎంతోమంది క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా సెక్షన్ ఇచ్చామన్నారు. రెండు నెలలపాటు నిర్వహించే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో విద్యార్థులందరూ క్రమశిక్షణతో చెస్ ఆటను నేర్చుకోవాలన్నారు. సమ్మర్ కోచింగ్ క్యాంపు లతో కాకుండా అనంతరం శిక్షణను కొనసాగించి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన విధంగా తర్ఫీదు పొందాలన్నారు.

కోచింగ్ క్యాంప్ ప్రారంభించిన వినోథ్ కన్నన్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.